గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అతి తక్కువ కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 157, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 12- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మత స్వేచ్ఛ హక్కును మత మార్పిళ్లకు అన్వయించరాదు



హైదరాబాద్ : మత మార్పిళ్లపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ 'మత స్వేచ్ఛ హక్కు'పై అలహాబాద్ హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కు కింద దేశ పౌరులు తమ మతాన్ని స్వేచ్ఛగా ఆచరించడంతో పాటు ప్రచారం చేసు కోవచ్చునని, అయితే మత మార్పిడికి ఈ చట్టాన్ని అన్వయిం చకూడదని స్పష్టం

## రష్యాకు సహాయం చేయడంపై చైనాను హెచ్చరించిన నాటో కూటమి



ఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా చైనా తన సైనిక సామాగ్రి, ఆయుధాలు, ఇతర సహాయాన్ని అందిస్తుందన్న ఆరోపణలతో ఆ దేశాన్ని నాటో కూట మి హెచ్చరించింది. రష్యాకు అన్ని భౌతిక, రాజకీయ సహాయాన్ని నిలిపివేయాలని కూటమి నాయకులు యునైటెడ్ మిగతా..2లో

## తాగితే తాగారు కానీ సీసాలు పగలకొట్టకండి..



అమరావతి: 'మద్యపానం హాని కరమనే విషయం విస్మరించి తాగుతున్నారు.. మీ సంతోషం కోసం తాగితే తాగారు కానీ సీసాలు మాత్రం పగలగొట్టకండి' అంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డప్పుతో దండోరా వేస్తూ, పిల్లలతో కలిసి గ్రామ వీధుల్లో ప్రచారం చేశారు. మద్యం సీసాలు పగల కొట్టడం వల్ల పొలాల్లో రైతులు అవస్థ పడు తున్నారని, గాజు ముక్కలు గుచ్చుకుని మూగజీవాలు నెత్తురోడుతున్నాయని

## రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐపీఎస్‌ల పాత్ర



కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు వెల్లడి

అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉందని వ్యాఖ్య

పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక

## ఎమ్మెల్యే నంబర్ 8.. ఎమ్మెల్సీ నంబర్ 7..

# పాలమూరులో కారు ఖాళీ

జగిత్యాల, భద్రాలం, స్టేషన్ ఘనపూర్, ఖైరతాబాద్, గద్వాల, బాన్స్ వాడ, చేవెళ్ల ఎమ్మెల్యేలు కారుకు టాటా ...

38కి పరిమితం అయిన ఆ పార్టీ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ లో 14 అసెంబ్లీ సీట్లు



హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయం ముదురు పాకాన పడుతోంది. బీఆర్ఎస్ శాసన సభ్యులు ఏడుగురు ఇప్పటికే కారు దిగి హస్తం గూటికి చేరారు. ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ బాట పట్టారు. ఈ జంపింగ్ ల పర్వం ఇంకా సాగుతుందని భావిస్తున్నారు. గత ఏడాది నవంబరులో

## నామాలు పెట్టుకుని.. వేంకటేశ్వరస్వామికి, టీటీడీ ఆస్తులకు పంగనామాలు పెట్టారు



2లో

గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్

తిరుమలను అపవిత్రం చేశారంటూ గత ప్రభుత్వంపై విమర్శలు

వీరప్పన్ వారసుల చేతిలో టీటీడీ పాలన సాగిందని మండిపాటు

అమరావతి : గత వైసీపీ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేయకూడదు



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తోంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకుంది. పాత ఫర్నిచర్‌నే వినియోగించాలని అధికారులకు సూచించింది. రాజధానిలోని సచివాలయంతో పాటు కలెక్టరేట్లు, హెచ్‌ఓడీ కార్యాలయాల్లో ప్రస్తుతమున్న ఫర్నిచర్‌నే కొనసాగించాలని సర్కార్ ఆదేశించింది. కొత్త ఫర్నిచర్ కొనుగోలుపై నిషేధం విధిం చింది. అన్ని శాఖల అధికారులకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. కాగా విభజనతో రాష్ట్రానికి లోటు బడ్జెట్ మిగిలిన విషయం తెలిసిందే. 2014లో అధికారాన్ని చేపట్టిన చంద్ర బాబు ఐదేళ్ల పాటు పాలన సాగించారు. మిగతా..2లో

## ఈ మహా నగరానికి ఏమైంది..? కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్...



హైదరాబాద్: ఈ మహానగరానికి ఏమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి లాంటి ప్రముఖ పత్రికలు కూడా "ఈ నగరానికి ఏమైంది?" అని ఫ్రంట్ పేజీలో వార్తలు రాస్తోంది అంటే నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని అర్థమని వివరించారు. పరిపాలనా అనుభవం లేని నాయకత్వం ఎలా ఉంటుందో హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెటూరు వరకూ అంతటా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "బ్రాండ్ హైదరాబాద్" ఎందుకు మసకబారుతోంది ?? విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోంది ?? అని సగటు హైదరాబాదీకి అనిపిస్తుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందని తెలిపారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న నగరంలో వరుస హత్యలు.. పేట్రేగిపోతున్న అంతరాష్ట్ర ముఠాలు మిగతా..2లో

## జగన్ సీరియస్ యాక్షన్...

# ఉండేదెవరు ?

- బొత్తిగా 11 సీట్లు అంటేనే వైసీపీలో అలజడి రేగింది
- మెల్లగా నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తన అభిప్రాయాలను చెబుతున్నారు
- జగన్ సైతం జిల్లాల వారీగా నేతలను పిలిచి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారు
- పార్టీలో ఉండేవారు ఎవరు వెళ్లేవారు ఎవరూ అన్న సమాచారం కూడా పార్టీకి పక్కాగా ఉంది

2లో

అమరావతి: వైసీపీలో కదలిక మొదలైంది. నిన్నటి దాకా పార్టీ పూర్తి నైరాశ్యంలో ఉంది. ఓటమి భారీగా ఉంది. దిక్కు తోచని నంబర్ తో వైసీపీ రిజల్ట్ ని అందుకుంది. దానిని భరించడం అధినేతకే కష్టం అయింది. వైసీపీలో కొంతమంది ఓటమిని కనీస మాత్రంగా అయినా ఊహించారు. అయితే ఎలాంటి పరిస్థితుల్లో అయినా యాభై సీట్లకు తగ్గవని అనుకున్నారు. కానీ బొత్తిగా 11 సీట్లు అంటేనే వైసీపీలో అలజడి రేగింది. ప్రకంపనలొ పుట్టాయి. ఎందుకొచ్చిన రాజకీయం అనుకున్న వారూ ఉన్నారు. ఈ పరిస్థితుల మధ్య నెల రోజుల కాలం ఇట్టే సాగిపోయింది. ఓటమిని అలా కౌగలించుకుంటూ కూర్చోవడం కుదరదు.అందుకే ఇపుడు మెల్లగా నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి...



## బాబు నెల రోజుల పాలన..

# జనాన్ని మెప్పించారా?

- ఆయన అభివృద్ధి-సంక్షేమం రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్లడం గమనార్హం
- రాష్టానికి తేవల్సిన పెట్టుబడులు, అభివృద్ధిపై.. రోజు వారీ సమీక్షలు
- సంక్షేమ పథకాలపై చంద్రబాబుపై ఉన్న అనేక సందేహాలను పటాపంచలు
- డీఎస్సీ 16 వేల ఉద్యోగాలకు సంబంధించి కూడా.. చర్యలు తీసుకున్నారు

ముఖ్యంగా గత ఐదేళ్ల పాలనలో జగన్ పలు ప్రాజెక్టుల విషయంలో అనుసరించిన తీరును ప్రజలకు వివరిస్తూ.. శ్వేతపత్రాలు తీసుకురావడం.. చంద్రబాబు నెల రోజుల పాలనలో కీలకమని చెప్పొచ్చు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సైతం ఆయన నెల రోజుల్లో కొంత మేరకు దృష్టి సారించారు.



వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు తీసుకుని నేటికి (గురు వారం) నెల రోజులు పూర్తయింది. జూలై 12న రాష్ట్ర నూతన ముఖ్య మంత్రిగా (వ్యక్తి గతంగా నాలు గోసారి) చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. అనంత రం.. జనసేన అధి నేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇలా.. ఆ రోజుతో ప్రారంభమైన ఏపీ నూతన ప్రభుత్వ పాలనకు గురువారంతో నెల రోజులు పూర్తయ్యాయి. మరీ ఈ 30/31 రోజుల పాలనలో చంద్రబాబు ప్రజలను మెప్పించారా? మురిపించారా?.... చూద్దాం. చంద్రబాబు అధికారం చేపడుతూనే..

## 2026 నాటికి భోగాపురం పూర్తి చేస్తాం... ఈ బాధ్యత రామ్మోహన్ నాయుడి పైనే ఉంది



భోగాపురం విమానాశ్రయంతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్న సీఎం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్న చంద్రబాబు

విమానాశ్రయం పూర్తయితే ఎకనమిక్ జోన్‌గా మారుతుందని వెల్లడి

ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్న సీఎం

అమరావతి : 2026 నాటికి భోగాపురం విమానాశ్రయం తొలిదశను పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఎయిర్ పోర్ట్

## ఫామ్‌హౌస్‌లో ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ.. ఆ అంశంలో కీలక చర్చలు!

2లో



హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ కు కష్టాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. ఓ వైపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు మరోవైపు అధికారంలో ఉండగా తీసుకున్న నిర్ణయాలపై రేవంత్ సర్కార్ ఎంక్వయిరీలతో గులాబీ పార్టీ సతమతం అవుతున్నది. ఈ నేపథ్యంలో పార్టీ తిరిగి పుంజుకోవడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతున్న వేళ గులాబీ బాస్ కేసీఆర్ తాజాగా పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహిస్తున్నారు. గురువారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ నేతలతో భేటీ అయ్యారు. హరీశ్ రావు నేతలను ఫామ్‌హౌస్ తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది. తాజా రాజకీయ పరిస్థితితులు, వలసలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం. అయితే వారం రోజుల పాటు కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ పర్యటన ముగించుకుని నిన్న రాష్ట్రానికి తిరిగి వచ్చి కేసీఆర్ తో భేటీ అయ్యారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భేటీ జరిగిన మిగతా..2లో




వివరాలు 2లో..

## మూవీ టిక్కెట్ ధరలు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉందో లేదో తేలుస్తాం: ఏపీ హైకోర్టు

అమరావతి: కొత్త సినిమాల టిక్కెట్ల ధరలు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? లేదా? అనే అంశంపై లోతైన విచారణ చేస్తామని ఏపీ హైకోర్టు తాజాగా పేర్కొంది. ఈ అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని, ఇతర ప్రతివాదులను ఆదేశించింది. సినిమా టిక్కెట ధరల మిగతా..2లో

# 2026 నాటికి భోగాపురం పూర్తి చేస్తాం... ఈ బాధ్యత రామ్మోహన్ నాయుడి పైనే ఉంది

మొదటి పేజి తరువాయి

ఈ ఎయిర్ పోర్ట్ పూర్తయితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. దీనిని పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై ఉందన్నారు. హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్నారు. ఈ ప్రాంతానికి భోగాపురం గ్రోత్ ఇంజిన్‌గా పని చేస్తుందన్నారు. విమానాశ్రయం పూర్తయితే ఈ ప్రాంతం ఎకనమిక్ హబ్‌గా మారుతుందన్నారు. చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఎదగడానికి భోగాపురంకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయానికి రోడ్ల కనెక్టివిటీని పెంచాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఎన్నో అంశాలు మళ్లీ మొదటికి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయితే ప్రారంభంలోనే 48 లక్షల మంది ప్రయాణికులతో రన్ అయ్యే పరిస్థితులు ఉంటాయన్నారు. భోగాపురం విమానాశ్రయానికి తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అనుమతులు వచ్చాయన్నారు. అప్పుడు ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఉత్తరాంధ్ర అద్భుత విజయాన్ని అందించిందని... ఇలాంటి ప్రాంతానికి ఏదైనా చేయాలన్నారు. అందువల్లే జిల్లా పర్యటనలలో భాగంగా తొలుత ఉత్తరాంధ్రకే వచ్చానన్నారు. విశాఖపట్నం - విజయనగరం కలిసిపోతున్నాయన్నారు. భవిష్యత్తులో విశాఖ, శ్రీకాకుళం కూడా కలిసిపోతాయన్నారు. విశాఖపట్నానికి మెట్రో రావాల్సి ఉందన్నారు. మున్ముందు కుప్పం సహా ఐదు విమానాశ్రయాలు వస్తాయన్నారు.

# ఫామ్‌హౌస్‌లో ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ..ఆ అంశంలో కీలక చర్చలు!

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో పార్టీ తిరిగి పుంజుకోవడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతున్న వేళ గులాబీ బాస్ కేసీఆర్ తాజాగా పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహిస్తున్నారు. గురువారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ నేతలతో భేటీ అయ్యారు. హరీశ్ రావు నేతలను ఫామ్‌హౌస్ తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది. తాజా రాజకీయ పరిస్థితితులు, వలసలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం. అయితే వారం రోజుల పాటు కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ పర్యటన ముగించుకుని నిన్న రాష్ట్రానికి తిరిగి వచ్చి కేసీఆర్ తో భేటీ అయ్యారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భేటీ జరిగిన మరుసటి రోజే పార్టీ ముఖ్యనేతలతో గులాబీ బాస్ సమావేశం కావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

### ఏం జరుగుతున్నది?

కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీలో కవిత బెయిల్ పిటిషన్, పార్టీ ఫిరాయింపుల అంశంపై ఎక్స్ పర్ట్స్ తో మాట్లాడారు. అయితే ఓ వైపు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ టెన్షన్ పెడుతున్న వేళ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం కాగా కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీకి వెళ్లడం వచ్చి రాగానే ముఖ్యనేతలతో సమావేశం కావడంతో పార్టీలో ఏం జరుగుతున్నదనేది పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠగా మారింది. త్వరలోనే మరికొంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కారు దిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారనే టాక్ వినిపిస్తున్నది. ఈ క్రమంలో ఎవరు ఏ టైమ్ లో జలక్ ఇస్తారో తెలియని అయోమయ పరిస్థితి బీఆర్ఎస్ లో కనిపిస్తున్నది. మరో వైపు కవిత జైలుకు వెళ్లి 100 రోజులు దాటిపోయింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండగా మరోవైపు తెలంగాణలో టీడీపీ పాగా వేసే ప్రయత్నాలు చేస్తోంది. ఇటువంటి తరుణంలో ఇవాల్టి భేటీ కేసీఆర్ ఏయే అంశాలపై పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తున్నారు? ఎలాంటి డెసిషన్స్ తీసుకోబోతున్నారనేది సస్పెన్స్ గా మారింది.

# మూవీ టిక్కెట్ ధరలు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉందో లేదో తేలుస్తాం: ఏపీ హైకోర్టు

మొదటి పేజి తరువాయి

ఈ అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని, ఇతర ప్రతివాదులను ఆదేశించింది. సినిమా టిక్కెట ధరల విషయంలో గతంలో దాఖలైన వ్యాజ్యంతో ప్రస్తుత పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఎన్. జయసూర్యతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. కల్కి సినిమా ధరలను 14 రోజుల పాటు పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ పి. రాకేశ్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక న్యాయవాది ఎన్. ప్రణతి వాదనలు వినిపిస్తూ.. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని అన్నారు.

# మత స్వేచ్ఛ హక్కును మత మార్పిళ్లకు అన్వయించరాదు

మొదటి పేజి తరువాయి

రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కు కింద దేశ పౌరులు తమ మతాన్ని స్వేచ్ఛగా ఆచరించడంతో పాటు ప్రచారం చేసు కోవచ్చునని, అయితే మత మార్పిడికి ఈ చట్టాన్ని అన్వయిం చకూడదని స్పష్టం చేసింది. ఒక మతం వారిని వేరొక మతంలోకి మార్చేందుకు వెసులుబాటు కల్పించే సామూహిక హక్కుగా భావించరాదని వ్యాఖ్యానించింది. చట్టవిరుద్ధంగా మత మార్పిడికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి బెయిల్ నిరాకరిస్తూ అలహాబాద్ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కు కింద ప్రతి వ్యక్తికి అంతరాత్మ స్వేచ్ఛ ఉంటుందని, ప్రతి వ్యక్తికి మత విశ్వాసాలను ఎంచుకునే, ఆచరించే, వ్యక్తీకరించే హక్కు ఉంటుందని పేర్కొంది. అయితే మతం మారాల్సిన వ్యక్తికి కూడా మత స్వేచ్ఛ హక్కు సమానంగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలని స్పష్టం చేసింది. బలవంతంగా, మోసపూరితంగా మత మార్పిళ్లు చేయడం చట్ట విరుద్ధమని జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని మహరాజ్‌గంజ్‌కు చెందిన విశ్వనాథ్ అనే వ్యక్తి తనను బలవంతంగా మతం మార్చేందుకు ప్రయత్నించాడంటూ శ్రీనివాస రావు నాయక్ అనే వ్యక్తితో పాటు పలువురిపై ఫిర్యాదు చేశాడు. దీంతో ఉత్తరప్రదేశ్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ చట్టం- 2021లోని సెక్షన్లు 3, 5 (1) కింద అతడిపై కేసు నమోదయింది. ఈ కేసులో బెయిల్ కావాలంటూ శ్రీనివాస్ రావు పిటిషన్ దాఖలు చేసుకోగా కోర్టు తిరస్కరించింది.

# రష్యాకు సహాయం చేయడంపై చైనాను హెచ్చరించిన నాటో కూటమి

మొదటి పేజి తరువాయి

ఇతర సహాయాన్ని అందిస్తుందన్న ఆరోపణ లతో ఆ దేశాన్ని నాటో కూటమి హెచ్చరించింది. రష్యాకు అన్ని భౌతిక, రాజకీయ సహా యాన్ని నిలిపివేయాలని కూటమి నాయకులు యునైటెడ్ స్టేట్స్‌లో 75వ వార్షికోత్సవ శిఖరాగ్ర సమావేశంలో చైనాను కోరారు. కొంత కాలంగా జరుగుతున్న యుద్ధంలో చైనా నుంచి రష్యాకు భారీ మొత్తంలో ఆయుధాలు అందుతున్నాయని ప్రపంచ దేశాలు ఆరోపణలు చేస్తుండగా, మొదటి సారి ప్రపంచ వేదికగా 32 సభ్యుల భద్రతా కూటమి బహిరంగంగా చైనాకు హెచ్చరికలు చేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 50 శాతం వాటా కలిగిన కూటమిలోని సభ్యులందరూ చైనాకు హెచ్చరికలు పంపడం ఇదే తొలిసారి అని నాటో సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. రష్యాకు సైనిక మద్దతు ఇవ్వడం కొనసాగితే చైనా ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని వారు హెచ్చరించారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా ఉన్నందున, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను పాటించాల్సిన ప్రత్యేక బాధ్యత చైనాపై ఉందని నాటో కూటమి తెలిపింది. మరోవైపు ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా %ఖీ%-16 జెట్‌లను అందించడానికి ప్రయత్నాలను ప్రారంభించామని నాటో కూటమి పేర్కొంది. రష్యాతో ఆకాశంలో సమానంగా పోరాడటానికి కష్టపడుతున్న ఉక్రెయిన్‌కు ఈ జెట్‌లు అదనపు బలాన్ని అందిస్తాయి. ఇదిలా ఉంటే, శిఖరాగ్ర సమావేశం సందర్భంగా, రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణుల వర్షం కురిపించింది, కైవ్‌లో ఆసుపత్రిపై దాడి చేయడంతో డజన్ల కొద్ది మరణాలు సంభవించాయి.

# తాగితే తాగారు కానీ సీసాలు పగలకొట్టకండి..

మొదటి పేజి తరువాయి

ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డప్పుతో దండోరా వేస్తూ, పిల్లలతో కలిసి గ్రామ వీధుల్లో ప్రచారం చేశారు. మద్యం సీసాలు పగల కొట్టడం వల్ల పొలాల్లో రైతులు అవస్థ పడు తున్నారని, గాజు ముక్కలు గుచ్చుకుని మూగజీవాలు నెత్తురోడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఈ వీడియో విశేషాలు.. విజయనగరం జిల్లా, తెర్లాం మండలం, నందబలగ జెడ్పీహెచ్ఎస్ టీచర్ మోహన్ రావు తన విద్యార్థులతో కలిసి ఊర్లో ర్యాలీ తీశారు. డప్పుతో దండోరా వేస్తూ మందుబాబులకు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించాక ఖాళీ సీసాలను పగలగొట్టవద్దని చెప్పారు. పగిలిన ముక్కలను పంట పొలాల్లో పడేస్తే రైతులు, కూలీలకు గాయాలవుతాయని, రోడ్డు పక్కన పడేస్తే మూగజీవాలకు ఇబ్బందని తెలిపారు. ఆ సీసాలను అలాగే అక్కడే వదిలేస్తే పాత సీసాలు ఏరుకునే వారికి నాలుగు రూపాయలు వస్తాయని టీచర్ మోహన్ రావు గుర్తుచేశారు. ఇకపై ఎవరూ మద్యం సీసాలను పగలగొట్టవద్దంటూ గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

# బాబు నెల రోజుల పాలన..జనాన్ని మెప్పించారా?

మొదటి పేజి తరువాయి



అనంత రం.. జనసేన అధి నేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇలా.. ఆ రోజుతో ప్రారంభమైన ఏపీ నూతన ప్రభుత్వ పాలనకు గురువారంతో నెల రోజులు పూర్తయ్యాయి. మరీ ఈ 30/31 రోజుల పాలనలో చంద్రబాబు ప్రజలను మెప్పించారా? మురిపించారా?.... చూద్దాం. చంద్రబాబు అధికారం చేపడుతూనే.. కీలక ప్రాజెక్టులైన పోలవరం, అమ రావతి రాజధాని ప్రాంతాల్లో పర్యటన చేశారు. తద్వారా.. ఆయన తన ప్రాధాన్యాలను చెప్పకనే చెప్పారు. అనంతరం.. ఆయన రాష్టానికి తేవల్సిన పెట్టుబడులు, అభివృద్ధిపై.. రోజు వారీ సమీక్షలు నిర్వహించారు. కేంద్రానికి కొన్ని నివేదికలు తీసుకుని వెళ్లారు. త్వరలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించాల్సిన నిధుల విషయంపై చర్చలు జరిపారు. ఇది అభివృద్ధి దిశగా వేసిన అడుగు. ఇక, జూలై 1.. అంటే.. చంద్రబాబు సర్కారు బాధ్యతలు చేపట్టిన 18 రోజుల తర్వాత వచ్చిన నెల ఫస్ట్‌నే రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షలమందికి పైగా సామాజిక భద్రతా పింఛన్ల పింపిణీ చేపట్టారు. అప్పటి వరకు ఉన్న రూ.3000 పింఛనును రూ.4000లకు పెంచడంతోపాటు.. ఏప్రిల్-జూన్ మధ్య ఉన్న బకాయిలను కూడా కలిపి రూ.7000 చొప్పున అందించారు. దీంతో సంక్షేమ పథకాలపై చంద్రబాబుపై ఉన్న అనేక సందేహాలను పటాపంచలు చేశారు. ఇక, ఉద్యోగాలకు సంబంధించిన డీఎస్సీ 16 వేల ఉద్యోగాలకు సంబంధించి కూడా.. చర్యలు తీసుకున్నా రు. తొలి సంతకాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా ఉద్యోగుల బదిలీలు, కీలక స్థానా ల్లో ఉన్నవారికి స్థాన చలనంతో పాటు.. తన వేగానికి తగిన విధంగా పనిచేసే అధికారులు ఎక్కడ ఉన్నా.. తెచ్చుకుంటున్నారు. మరీ ముఖ్యంగా గత ఐదేళ్ల పాలనలో జగన్ పలు ప్రాజెక్టుల విషయంలో అనుసరించిన తీరును ప్రజలకు వివరిస్తూ.. శ్వేతపత్రాలు తీసుకురావడం.. చంద్రబాబు నెల రోజుల పాలనలో కీలకమని చెప్పొచ్చు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సైతం ఆయన నెల రోజుల్లో కొంత మేరకు దృష్టి సారించారు. ఇక, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పథకాన్ని తిరిగి తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాల్లో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. దీంతోభవన నిర్మాణ రంగం పుంజుకునేందుకు చంద్రబాబు చోదక శక్తులు అందించినట్టయింది. ఇతమిత్థంగా చూస్తే.. తొలి నెల రోజుల్లో ఆయన అభివృద్ధి-సంక్షేమం రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్లడం గమనార్హం. కొసమెరుపు ఏంటంటే.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న దశాబ్దం కిందటి సమస్యలను కూడా సీఎం చంద్రబాబు పరిష్కరించే ప్రయత్నం చేయడం. తనే చొరవ తీసుకుని తెలంగాణ సీఎంరేవంత్‌తో భేటీ అయ్యారు. దీంతో అపరిష్కృత సమస్యలు పరిష్కారం అవుతాయనే విశ్వాసం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కల్పించగలిగారు.

# జగన్ సీరియస్ యాక్షన్... ఉండేదెవరు ?

మొదటి పేజి తరువాయి

దానిని భరించడం అధినేతకే కష్టం అయింది. వైసీపీలో కొంతమంది ఓటమిని కనీస మాత్రంగా అయినా ఊహించారు. అయితే ఎలాంటి పరిస్థితుల్లో అయినా యాభై సీట్లకు తగ్గవని అనుకున్నారు. కానీ బొత్తిగా 11 సీట్లు అంటేనే వైసీపీలో అలజడి రేగింది. ప్రకంపనలౌ పుట్టాయి. ఎందుకొచ్చిన రాజకీయం అనుకున్న వారూ ఉన్నారు. ఈ పరిస్థితుల మధ్య నెల రోజుల కాలం ఇట్టే సాగిపోయింది. ఓటమిని అలా కౌగలించుకుంటూ కూర్చోవడం కుదరదు.అందుకే ఇపు డు మెల్లగా నేతలు ఒక్కొ క్కరుగా బయటకు వచ్చి తన అభిప్రాయాలను చెబుతున్నారు. తప్పు ఒప్పులను చెబుతున్నారు. అవి అన్నీ మీడియా ముఖంగానే ఉండడం విశేషం. అదే సమయంలో జగన్ సైతం జిల్లాల వారీగా నేతలను పిలిచి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారు. మరి ఆయనకు వారి నుంచి అందుతున్న ఫీడ్ బ్యాక్ ఏమిటో తెలియదు కానీ వైసీపీలో సమూల ప్రక్షాళనకు జగన్ నడుం బిగించారు అని అంటున్నారు. పార్టీలో దాదాపుగా వంద దాకా అసెంబ్లీ సీట్లలో మార్పులు భారీ ఎత్తున చేసి కూడా చేదు ఫలితాలు మూటకట్టుకున్న జగన్ ఇపుడు నియోజకవర్గాల ఇంచార్జిల నియామకాలను కొత్తగా చేపడుతున్నారు. అందులో భాగంగా కృష్ణా జిల్లాలో పెడన అసెంబ్లీ ఇంచార్జిగా మాజీ మంత్రి జోగి రమేష్ ని జగన్ నియమించారు. ఆయన ఇటీవల ఎన్నికల్లో పెనమలూరు నుంచి పోటీ చేశారు. పెనమలూరుకు కొత్త ముఖాన్ని తీసుకుని వచ్చారు. ఇపుడు అనేక నియోజకవర్గాలలో ఇదే తీరున నియామకాలు జరుగుతాయని అంటున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా కదిరిలో మాజీ ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ఓడిన పార్టీ నుంచి నేతలే బయటకు పోతారు. ఉన్న వారిని కాచుకోవడమే కష్టం అవుతుంది. అటువంటిది పార్టీలో ఉన్న ఒక మాజీ ఎమ్మెల్యే స్థాయి నేతను సస్పెండ్ చేయడం ద్వారా జగన్ తాను ఏమి చేయదలచుకున్నదీ చెప్పేసారు అని అంటున్నారు. ఈ సిద్ధారెడ్డి సస్పెండ్ చేయకపోయినా పార్టీ మారుతారు అని అంటున్నారు. అయితే ఆయన పార్టీ అభ్యర్థి ఓటమికి కారకుడు అని నిర్ధారించుకుని ఈ యాక్షన్ తీసుకోవడం ద్వారా జగన్ పార్టీలోని ఇతర నేతలకు ఒక సందేశం పంపారు అని అంటున్నారు ఎవరినీ ఉపేక్షించేది లేదు అన్నదే ఆ సందేశం అని అంటున్నారు. మరో వైపు చూస్తే జగన్ అదే కదిరి నియోజకవర్గానికి ఇటీవల ఎన్నికలో ఓడిన బీఎస్ మక్బూల్ అహ్మద్ నే నియమించారు. ఇక చాలా చోట్ల వెన్ను పోట్లు చోటు చేసుకున్నాయని వార్తలు వస్తున్నాయి. కొన్ని చోట్ల అభ్యర్థులు ఇచ్చిన డబ్బులు కూడా తినేసి కూటమి అభ్యర్థుల కోసం కృషి చేసారని వార్తలు ఉన్నాయి. అవి ఏపీలో చాలా చోట్ల జరిగాయని అంటున్నారు. దాంతో అటువంటి వారిని గుర్తించి వేటు వేసే పనిలో వైసీపీ హై కమాండ్ ఉందని అంటున్నారు. అదే విధంగా మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జిలు పాత కొత్త వారితో నియమిస్తారని ఆ తరువాత జిల్లా కార్యవర్గాలను ప్రకటిస్తారని ఆ మీదట రాష్ట్ర కార్యవర్గాలను



ప్రకటిస్తారని అంటున్నారు. ప్రస్తుతం జగన్ ఈ కసరత్తులో బిజీగా ఉన్నారు అని అంటున్నారు. అదే సమయంలో పార్టీలో ఉండేవారు ఎవరు వెళ్లేవారు ఎవరూ అన్న సమాచారం కూడా పార్టీకి పక్కాగా ఉందని అంటున్నారు పలువురు సీనియర్లు అయితే ఈ రోజుకీ ముఖం చాటేస్తున్నారు. అలాగే చాలా మంది చివరి రెండేళ్లలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు తప్ప ఈ రోజున ఫీల్డ్ లోకి దిగేందుకు ఆసక్తిగా లేరు. ఇలా చాలా చోట్ల చిత్ర విచిత్రమైన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో జగన్ మరోసారి 175 నియోజకవర్గాలను ముందు పెట్టుకుని కసరత్తు చేస్తున్నారుట. మరి ఈ కసరత్తు తరువాత పార్టీ పటిష్టం అవుతుందా కొత్త ఉత్సాహం వస్తుందా లేక పార్టీలో నుంచి వెళ్ళే వారు వెళ్తారా అన్నది చూడాల్సి ఉంది.

### ఎమ్మెల్యే నంబర్ 8.. ఎమ్మెల్సీ నంబర్ 7..

# పాలమూరులో కారు ఖాళీ

మొదటి పేజి తరువాయి


ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ బాట పట్టారు. ఈ జంపింగ్ ల పర్వం ఇంకా సాగుతుందని భావిస్తున్నారు. గత ఏడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 స్థానాలు సాధించింది. వీటిలో కంటోన్మెంట్ ఉప ఎన్నికలో ఓడిపోయింది. 38కి పరిమితం అయిన ఆ పార్టీ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు. దీంతో బలం 31కి పడిపోయింది. జగిత్యాల, భద్రాలం, స్టేషన్ ఘనపూర్, ఖైరతాబాద్, గద్వాల, బాన్స్ వాడ, చేవెళ్ల ఎమ్మెల్యేలు కారుకు టాటా చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ ఇదే ప్రయత్నంలో ఉన్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే.. కాంగ్రెస్ బలం 80కి చేరుకోనుంది. సీఎం సొంత జిల్లాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ లో 14 అసెంబ్లీ సీట్లున్నాయి. వీటిలో 12 స్థానాలను కాంగ్రెస్ గెల్చుకుంది. నడిగడ్డగా పేరొందిన గద్వాల, అలంపూర్ లలో మాత్రమే ఓటమి పాలైంది. అయితే, గద్వాల ఎమ్మెల్యే క్రిష్ణమోహన్ రెడ్డి గత వారం కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. మిగిలింది అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాత్రమే. అయితే, అలంపూర్ నుంచి ఎవరు గెలిచినా అందులో ప్రధాన పాత్ర మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవడు అయిన, చల్లా వెంకట్రామిరెడ్డిదే. 2004లో ఈ స్థానం జనరల్ గా ఉన్నప్పుడు చల్లా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో రిజర్వుడ్ అయినా.. చల్లాదే పట్టు. అయితే, రెండేళ్ల కిందట ఈయన కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఆపై ఎమ్మెల్సీ కూడా అయ్యారు. గత ఎన్నికల్లో విజయుడి విజయంలో చల్లా పాత్ర ఉంది. కాగా, మూడు రోజుల కిందట వెంకట్రామిరెడ్డి సీఎం రేవంత్ ను కలిశారు. ఆయన పార్టీ మారడం ఖాయం అంటున్నారు. అదికూడా విజయుడితో కలిసే అని చెబుతున్నారు. 14 కు 14.. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో సీట్లున్న జిల్లా ఉమ్మడి పాలమూరు. ఇక్కడ 14 నియోజకవర్గాల్లో 12 కాంగ్రెస్ నెగ్గింది. గద్వాల, అలంపూర్ శాసన సభ్యులు కూడా చేరితే జిల్లా మొత్తం హస్తగతం అవుతుంది. గత ఏడాది చివరలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ జిల్లాలోనూ స్వీప్ చేయలేదు. అత్యధిక స్థానాలు సాధించిన ఖమ్మంలో (కొత్తగూడెంలొ సీపీఐ అభ్యర్థి కూనంనేని, భద్రాచలంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం నెగ్గారు). నల్లగొండలో జగదీశ్ రెడ్డి సూర్యపేట నుంచి గెలిచారు. అయితే, ఇప్పుడు పాలమూరు మాత్రం స్వీప్ అయి కాంగ్రెస్ ఖాతాలో చేరనుంది.

# రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐపీఎస్‌ల పాత్ర

అమరావతి: రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐపీఎస్ అధికారుల పాత్ర ఉందంటూ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉందన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్లో రాయితీపై నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ చేసే మొదటి కౌంటర్‌ను నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరుకులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హోల్ సేల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు కూడా రూ.160కే నాణ్యమైన కిలో కందిపప్పును అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్ముందు పంచదార సహా పలు చిరుధాన్యాలను కూడా రైతు బజార్లలో రాయితీపై విక్రయిస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామన్నారు. ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేయకూడదు

మొదటి పేజి తరువాయి



దీంతో ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తోంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకుంది. పాత ఫర్నిచర్‌నే విని యోగించాలని అధికారులకు సూచించింది. రాజధానిలోని సచివాలయంతో పాటు కలెక్టరేట్లు, హెచ్‌ఓడీ కార్యాలయాల్లో ప్రస్తుతమున్న ఫర్నిచర్‌నే కొనసాగించాలని సర్కార్ ఆదేశించింది. కొత్త ఫర్నిచర్ కొనుగోలుపై నిషేధం విధించింది. అన్ని శాఖల అధికారులకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. కాగా విభజనతో రాష్ట్రానికి లోటు బడ్జెట్ మిగిలిన విషయం తెలిసిందే. 2014లో అధికారాన్ని చేపట్టిన చంద్ర˘బాబు ఐదేళ్ల పాటు పాలన సాగించారు. పలు సంక్షేమ పథకాలు కొనసాగించారు. అయితే 2019లో ప్రభుత్వ పాలన సాగించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమంపైనే ప్రధానంగా దృష్టి సారించారు. రూ.2 లక్షల 70 వేల కోట్లకు పైగానే వివిధ పథకాలకు అందజేశారు. దీంతో రాష్ట్రం మరింత అప్పులపాలయింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే పాలన సాగించాలంటే అప్పులు మరింత భారంగా మారాయి. దీంతో ఖర్చులు తగ్గించుకోవాల్సిందేనని నిర్ణయించుకుంది. ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త ఫర్నిచర్ కొనుగోలపై నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# నామాలు పెట్టుకుని.. వేంకటేశ్వరస్వామికి, టీటీడీ ఆస్తులకు పంగనామాలు పెట్టారు

మొదటి పేజి తరువాయి

టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని విమర్శించారు. స్వామి వారిపై భక్తి లేని వారు నామాలు పెట్టుకుని... స్వామికి, టీటీడీ ఆస్తులకు పంగనామాలు పెట్టారని మండిపడ్డారు. ఇతర మతస్తులకు అధికారాన్ని అప్పగించి తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లు వీరప్పన్ వారసుల చేతిలో టీటీడీ పాలన సాగిందని సంజయ్ అన్నారు. ఎర్రచందనం కొల్లగొట్టి వేల కోట్లను సంపాదించారని చెప్పారు. ఎర్ర చందనం స్మగ్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని... వారిని వదిలి పెట్టబోమని అన్నారు. వేంకటేశ్వరస్వామి వారి దయ, భిక్షతో కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని చెప్పారు. ఈరోజు బండి సంజయ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ తో పాటు పలువురు బీజేపీ నేతలు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి హోదాలో స్వామి వారిని బండి సంజయ్ దర్శించుకోవడం ఇదే తొలిసారి.

# ఈ మహా నగరానికి ఏమైంది..? కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్...

మొదటి పేజి తరువాయి

పరిపాలనా అనుభవం లేని నాయకత్వం ఎలా ఉంటుందో హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెటూరు వరకూ అంతటా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "బ్రాండ్ హైదరాబాద్" ఎందుకు మసకబారుతోంది ?? విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోంది ?? అని సగటు హైదరాబాదీకి అనిపిస్తుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందని తెలిపారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న నగరంలో వరుస హత్యలు.. పేట్రేగిపోతున్న అంతరాష్ట్ర ముఠాలు పెరిగిపోతున్నాయని అన్నారు. రాజధాని హైదరాబాద్‌లో శాంతి లేదని.. నగర ప్రజల జీవితాలకు భద్రత లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గారు స్వయంగా..పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తున్నా.. పోలీసింగ్‌పై కమాండ్ ఏది అని ప్రశ్నించారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కంట్రోల్ ఏది అని నిలదీశారు. ఓవైపు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. పరిపాలనా వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోందని తెలిపారు. మరోవైపు.. పడగవిప్పిన హత్యల సంస్కృతి.. ప్రతి కుటుంబంలో వణుకు పుట్టిస్తోందన్నారు. ఇంకోవైపు.. తరలిపోతున్న పెట్టుబడుల పర్వం.. యువత ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పవర్ లోకి రాగానే గడియ గడియకు ఏమిటీ.. పవర్ కట్ అని కేటీఆర్ ప్రశ్నించారు. సేఫ్ సిటీగా ఉన్న మహానగరంలో క్రైమ్ రేట్ ఎందుకు పెరిగిపోతుందని నిలదీశారు. ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని మండిపడ్డారు. విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి.. పదేళ్లు కష్టపడి పునాదులు వేస్తే.. అధికారంలోకి రాగానే ఆగం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీపడే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రగతికి అర్థాంతరంగా బ్రేకులు వేస్తే ఎలా ?? దేశ రాజధాని చుట్టూ.. రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర రాజధానిపై లేకపోతే ఎలా ?? అని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే.. కేవలం రాజధాని కాదు.."తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ " అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకనైనా.. కాంగ్రెస్ సర్కారు మేల్కొనకపోతే.. మన హైదరాబాద్ దెబ్బతింటే.. రాష్ట్రానికి కష్టమే కాదు.. యావత్ దేశానికి కూడా నష్టమని తెలిపారు.

# పర్సనల్ మెయిల్ ఐడీని ప్రకటించిన లోకేశ్.. వినతులు ఆ మెయిల్ ఐడీకి పంపాలని విన్నపం

అమరావతి: సమస్య ఏదైనా, సహాయం కావాలన్నా ఇకనుంచి తనకు hello.lokesh@ap.gov.in మెయిల్ ఐడీకి పంపాలని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలంటూ పంపుతున్న మెసేజ్‌లు పోటెత్తడంతో మంత్రి నారా లోకేశ్ వాట్సాప్ ను 'మెటా' బ్లాక్ చేసింది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్న మంత్రి లోకేశ్ వాట్సాప్ బ్లాక్ కావడం, తరచూ ఇదే సమస్య ఉత్పన్నం అవుతుండటంతో తన పర్సనల్ మెయిల్ ఐడీ hello.lokesh@ap.gov.in కి ప్రజలు తమ వినతులు, సమస్యలు పంపించాలని ఒక ప్రకటనలో కోరారు. సాయం కోసం వచ్చే ప్రజలకు తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికలకు ముందే నారా లోకేశ్ ప్రకటించారు. ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రతిరోజు ప్రజల్ని కలిసి వారి సమస్యలు తెలుసుకునే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఉండవల్లి నివాసంలో నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తన వాట్సాప్‌కి వచ్చిన మెసేజ్ కు రియాక్ట్ అయ్యి 25 మంది దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కరించారు. వేలాది మంది తమ సమస్యలను ఒకేసారి మంత్రి నారా లోకేశ్ కి వాట్సాప్ చెయ్యడం వల్ల టెక్నికల్ సమస్యతో బ్లాక్ అయింది. తనకు సమాచారం పంపే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తానే హ్యాండిల్ చేసే పర్సనల్ మెయిల్ ఐడీ hello.lokesh@ap.gov.in కి సమస్యలను పంపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో యువతకు తనను దగ్గరగా చేర్చిన "హలో లోకేశ్" కార్యక్రమం పేరుతోనే ఈ మెయిల్ ఐడీ క్రియేట్ చేసుకున్న మంత్రి... తానే అందరి సమస్యలు నేరుగా అడ్రస్ చేస్తానని ప్రకటించారు. పేరు, ఊరు, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడీ, సమస్య-సహాయంకు సంబంధించిన పూర్తి వివరాలు వినతులలో పొందుపరచాలని సూచించారు. మెయిల్ చేస్తే తాను స్పందిస్తానని తెలియజేశారు. వాట్సాప్ తరచూ బ్లాక్ కావడంతో ప్రజలు పంపే మెసేజ్ లు చూసే అవకాశం ఉండటం లేదని, దయచేసి అందరూ మెయిల్ ఐడీకే వినతులు పంపించాలని మంత్రి నారా లోకేశ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద ఆర్యవైశ్యునికి 26,000 ఆర్థిక సహాయం అందచేసిన నందిగామ ఆర్యవైశ్య సంఘం





నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ డీవీర్ కాలనీ నందు నివసిస్తున్న ఆకుతోట ఓంబాబు కు లివర్,కామెర్లు, బోధకాలు తదితర అనారోగ్య సమస్యల కారణంగా, తమ వద్ద డబ్బులు లేవని,హాస్పటల్ కు కూడా వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నామని ఆయన భార్య నాగలక్ష్మి అభ్యర్థన మేరకు, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఈరోజు నందిగామ ఆర్యవైశ్య సంఘం నేత పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యాన పలువురు ఆర్యవైశ్యులు, వ్యాపార సంస్థల నేతలు కలిపి 26,000-00 ఇరవై ఆరువేలు విరాళమును అందచేసారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్యవైశ్య సంఘంనేత, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు .పారేపల్లి సాయిబాబు,వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి దుద్దు నాగేశ్వరరావు,వాసవీ క్లబ్ అధ్యక్షులు కొత్తా నాగ ప్రభాకరరావు,శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం పూర్వ కమిటీ అధ్యక్షులుచవట నాగేశ్వరరావు మహంకాళి శేఖర్, ఉడతా శ్రీను,పులిపాటి సత్యనారాయణ,డి.వి.ఆర్ కాలనీ తెలుగుదేశం నాయకులు తోటకూర సూర్య నారాయణ పోపూరి కొండలరావు ఏజెండ్ల గోపి తురకా తిరుపతిరావు బత్తుల పద్మారావు బలుసుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న వనపర్తిలో రైతు భరోస పై సమీక్ష !

### వనపర్తికి మంత్రుల రాక!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 12న రైతు భరోసా పథకం సమావేశం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నారు, ఈ సమావేశంలో రైతుల నుంచి ప్రజల నుంచి రైతు సంఘాల నుంచ అభిప్రాయ సేకరణ సేకరిస్తున్నట్లు ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిబి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిబి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ..రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఐ.టి. కమ్యునికేషన్ పరిశ్రమల శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ .ఆరోగ్య శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు .రాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి. జిల్లెల చిన్నారెడ్డి ..తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. మల్లు రవి ..నాగర్ కర్నూల్ ఎంపీ తూడి మెగా రెడ్డి .వనపర్తి శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి .దేవరకద్ర శాసనసభ్యులు. వాకిటి శ్రీహరి మక్తల్ శాసనసభ్యులు. జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు హాజరు కానున్నారు. కావున వనపర్తి జిల్లా రైతులు , రైతు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మీ అభిప్రాయాన్ని తెలియాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు, ఈ సమావేశం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగుతుందని మంత్రుల రాక సందర్భంగా పోలీసులు పూర్తిస్థాయిలో బందో బస్తు ఏర్పాటు చేశారు,

## వనపర్తి-పెద్దమందడి రోడ్డుకు మహర్దశ. ! 40 కోట్లు మంజూరు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి రూ.148 కోట్లు కేటాయించాలని కోరుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలుఅందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మొదటి విడతలో పెద్దమందడి రోడ్డు నిర్మాణానికి రూ 40 కోట్లు మంజూరు చేసిన మంత్రి వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రానికి బీ టీ రోడ్డు నిర్మాణానికి 40 కోట్లు మంజూరైనట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు, గ్రామాలకు సంబంధించిన రహదారులన్నింటిని బలోపేతం చేసేందుకు రూ.148 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రణాళికలు రూపొందించి వాటి నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరు చేయాలంటూ బుధవారం ఎమ్మెల్యే రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరుతూ ప్రతిపాదనలు అందజేశారు, అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మొదటి విడతగా రాజనగరం నుంచి పెద్దమందడి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి రూ. 40 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో ఏళ్ల తరబడి రోడ్డు సమస్యతో సతమతం అవుతున్న మండల ప్రజలకు రహదారి ఇబ్బందులు తప్పనున్నాయని ఆయన పేర్కొన్నారు,

## అన్నపూర్ణ సేవాసమితి, నందిగామపేద మహిళలకు రెండు వందల చీరెలు ఉచిత పంపిణీ



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ పాత డాన్ బోస్కూల్ ఎదురు గా గల దేవా మెకానిక్ షెడ్ అధినేత దేవరాజ్ తన జంట కవలలు చిరంజీవులు మనోజ్,మహేష్ మరియు మణి ల జన్మదినోత్సవం ను పురస్కరించుకుని ఈరోజు అన్నపూర్ణ సేవాసమితి - నందిగామ వారి ఆధ్వర్యంలో భారీ ఎత్తున 200 మంది పేద మహిళలకు ఉచిత చీరెలు పంపిణీ గావించారు. గుళ్ళాల పేట,జంగాల కాలనీ, గ్యాస్ కంపెనీ వద్ద గుడారాలు వేసుకుని జీవిస్తున్న వారికి మరియు ఉమా కాలనీ లో నివసిస్తున్న 200 మంది మహిళలకు ఈ చీరెలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు లిపారేపల్లి సాయిబాబు,అమ్రాన్ బ్యాటరీస్ పూర్ణ,గజేంద్ర మేస్త్రీ,దేవరాజ్ స్నేహితులు మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు పరీక్షకు మొదటి రోజు 20 మంది అభ్యర్థులు హాజరు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(పసర)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: గురువారం గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల నియామకానికి ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ను పరిశీలించి, అభ్యర్థుల అప్లికేషన్ అక్నాలెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో గుర్తింపు కార్డును పరిశీలించి ఫోటో, వేలిముద్రలను తీసుకొని పరిక్షలకు అనుమతించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజు 24 మంది అభ్యర్థులకు టైపింగ్ స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుతుందని, 20 మినిట్స్ టైపింగ్ టెస్ట్ లో టైపింగ్ అక్యురసీ తో పాటుగా కి డిప్రెషన్ పర్ మినిట్ ని కొలమానంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చరణ్, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో టెస్ట్ నిర్వహించబడుతుందని ప్రతి ఒక్క క్యాండిడేట్ టైపింగ్ టెస్ట్ రిజల్ట్ ని తనకు చూపించి తన సంతకాన్ని తీసుకున్న తర్వాత నే బయటకి పంపించడం జరుగునని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు కేటాంచిన 13,14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలకు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ కోరారు. అనంతరం రాఘవ పట్నం గ్రామ సమీపంలోనీ వంతెనను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఈ డి ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిపర్తి లో ముసుగు విప్పని నాయకుల విగ్రహాలు!!

### మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ప్రారంభించాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లాకు కూతవేటు దూరంలో అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్న గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాల నుంచి భారతదేశం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహంతో పాటు, బహుజన నాయకుడు సంఘసంస్కర్త తెలంగాణ సాయుధ పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, విగ్రహాలను ఇప్పటికి ప్రారంభించకపోవడం పట్ల ఆ గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ గుండ్రాతి దేవమ్మ తో పాటు ప్రజా డాక్టర్ స్వర్గీయ జిల్లెల్ల మాధవరెడ్డి కుటుంబ సభ్యులు సహకారంతో వాళ్ల పేరు మీద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ప్రారంభించలేని నాయకులు పార్టీ కార్యకర్తలకు ఏ విధంగా మేలు చేస్తారని ఆ గ్రామ సీనియర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ దేశ మాజీ ప్రధాని విగ్రహం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాల ప్రారంభోత్సవం పట్ల ఆ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు సొంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కనికరం చూపడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గత పది సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల సమయం గడుస్తున్నప్పటికీ వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ముసుగు ధరించి ఉన్న విగ్రహాలను వెంటనే ప్రారంభోత్సవం చేసి ముసుకు తొలగించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు, ఈ నెల 12న వనపర్తికి వస్తున్న సమీక్ష సమావేశాలకు హాజరవుతున్న రాష్ట్ర మంత్రులు ఈ విషయాన్ని గమనించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తాడిపర్తి గ్రామంలో ప్రారంభోత్సవానికి నోచుకోని విగ్రహాలను వెంటనే ప్రారంభించాలని సంవత్సరాల తరబడి అమాయకంగా దిక్కులేని వారిగా కనిపిస్తున్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, విగ్రహంతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను వెంటనే ప్రారంభోత్సవం చేయాలని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహాలను ప్రారంభోత్సవం చేయించాలని కార్యకర్తలు నాయకులు కోరారు, ఇప్పటికైనా తాడిపర్తి గ్రామంలో ఉన్న విగ్రహాలను ముసుగు తొలగించి ప్రారంభోత్సవం ఘనంగా వైభవంగా చేపట్టాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు, దేశ ప్రధానిగా పనిచేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రారంభించకుండా విస్మరిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలను ఏ విధంగా ఆదుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు,



కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మల్లాగా పని చేస్తున్న కార్యకర్తల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయకుండా పార్టీ కోసం సంవత్సరాల తరబడి పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి తాగిన పదవులు ఇవ్వాలని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు,

# వనపర్తి అభివృద్ధి తమ ధ్యేయం

### నియోజకవర్గ అభివృద్ధికి 1659,28 కోట్ల ప్రతిపాదనలు!!

### వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలలో గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు కోసం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1659.28 కోట్ల మంజూరీకి ముఖ్యమంత్రి ప్రతిపాదనలు అందజేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు,నీటిపారుదల శాఖ కు సంబంధించి రూ. 565.80 కోట్లు విద్యాశాఖకు సంబంధించి రూ. 618.98 కోట్లు వైద్యశాఖ కు సంబంధించి రూ. 325. 60 కోట్లు రోడ్లు భవనాలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించి 148 కోట్లు రాష్ట్రస్థాయిలో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన రూ. 1659.28 కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అందజేశారు, నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి బుద్ధారం కుడి, ఎడమ, మరియు జాగీర్థర్ కెనాల్లకు లింకు కెనాల నిర్మాణం కోసం రూ. 150 కోట్లు. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లోని ప్యాకేజ్ 29 కు సంబంధించిన డి5 డి8 కెనాల్లా విస్తరణ కోసం. రూ.120 కోట్లు. ఖిల్లా గణపురం మండలం ఎర్రగట్టు రిజర్వాయర్ నిర్మాణం కు రూ. 90కోట్లు పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్ దేవుని చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.50 కోట్లు బుద్ధారం రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ. 40 కోట్ల తో పాటు తదితర కెనాల్, చెక్ డాం, చెరువుల పునరుద్ధరణ, పాటు కాలువ ఏర్పాట్లు, మినీ లిఫ్ట్ తదితరాలను నిర్మించేందుకు ఆయన ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందజేశారు, వనపర్తి నియోజకవర్గం పరిధిలో విద్యాశాఖ పరంగా పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 618.98 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గారికి అందజేశారు, కళాశాలల భవన నిర్మాణాలు ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు, ప్రహరీల నిర్మాణాలతో పాటు అనుసంధాన వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు సంబంధించి రూ . 160 కోట్లు. నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల అవస్థాపన సౌకర్యాల ఏర్పాటు కోసం రూ. 55.27 కోట్లు వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం రూ 90కోట్లు రెసిడెన్షియల్ పాఠశాలల భవన సముదాయాల నిర్మాణాల కోసం, మండల కేంద్రాలలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు కోసం రూ. 232 కోట్లు వనపర్తి జిల్లా కేంద్రంలోని కేటీఆర్ నగర్ లో ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం 25.94 కోట్లు ప్రతిపదలతో పాటు టీచర్ ట్రైనింగ్ సెంటర్, పుస్తకాల నిల్వ గోదాం, సైన్స్ మ్యూజియం, బీసీ ఎస్టీ ఎస్సీ స్టడీ సర్కిల్స్, గోపాల్పేట, ఖిల్లా ఘనపురం, మండల కేంద్రాలలో ఐటిఐ కాలేజీలో ఏర్పాటు తోపాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను ఆయన ముఖ్యమంత్రి గారికి అందజేశారు, నియోజకవర్గంలో వైద్యశాఖ అభివృద్ధి కోసం రూ 325.60 కోట్లు వనపర్తి జిల్లా కేంద్రంలో గల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతీకరణ కోసం రూ. 252 కోట్లు పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11.20 కోట్లు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో పల్లె ధావకానల ఏర్పాటు కోసం రూ.10.40 కోట్లు ఆయుష్ ఆసుపత్రి మరియు కళాశాలల నిర్మాణం కోసం రూ.20 కోట్లు ఎం.ఆర్.ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.12 కోట్లు, మండల స్థాయిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, కమ్యూనిటీ హెల్త్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ఆక్సిజన్ యూనిట్ల ఏర్పాటు కోసం సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అందజేశారు, నియోజకవర్గ పరిధిలో పశు వైద్యాన్ని సైతం బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే దూర దృష్టి సారించారు, జంతు రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం తో పాటు పలు ఉప కేంద్రాల ఏర్పాటు కోసం రూ. 4.22 కోట్ల ప్రతిపాదనను ఎమ్మెల్యే మేఘా రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అందజేశారు, .నియోజకవర్గ పరిధిలో రోడ్లు భవనాల నిర్మాణాలతో పాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.100.90 కోట్ల ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు, ఈ సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టిపిసిసి నాయకులు ద్యారపోగు వెంకటేష్ తెలిపారు,

# కుటుంబ నియంత్రణ పాటిద్దాం, ఆరోగ్యంగా జీవిద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.




ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని, స్థానిక జిల్లా వైద్యశాల యందు ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బందిచే ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జండా ఊపి ప్రారంభించారు. అనంతరము ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సమావేశ మందిరంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, మరియు వైద్య సిబ్బంది చే సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరము ఒక థీమ్ వెలువడటం జరుగుతుందని, ఈ సంవత్సరము థీమ్, సరైన సమయంలో గర్భధారణ మరియు గర్భంల మధ్య అంతరము తల్లి బిడ్డలకు క్షేమదాయకం అని తెలిపారు. ప్రస్తుతము ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లు దాటిందని, భారత దేశ జనాభా 144 కోట్లు దాటిందని తెలిపారు.ప్రపంచ జనాభా పెరుగుదలపై మాట్లాడుతూ, ప్రపంచంలో మొదటగా ,జనాభాను అరికట్టాలని, మాల్త స్ శాస్త్రవేత్త రూపొందించిన సిద్ధాంతము, జనాభా అనునది విపరీతంగా పెరుగుతున్నది కనుక జనాభాను అరికట్టాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని తెలిపారు. అధిక జనాభా వలన వనరులు తగ్గిపోతుంటాయని, ఆహార ధాన్యం కొరత ఏర్పడుతుందని, నివసించేందుకు గృహ సౌకర్యము లాంటివి కరువవుతాయని, త్రాగునీరు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. దానికై వివాహము నిర్ణీత వయసులోనే చేసుకోవాలని, తక్కువ వయసులో వివాహాలను అరికట్టాలని కోరారు. అధిక జనాభా వలన అనేకమైన అనర్థాలు కలుగుతాయని, కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రతి కుటుంబం పాటించాలని విజ్ఞప్తి చేశారు. 2024లో భారతదేశంలోని సంతానోత్పత్తి రేటు ప్రతి స్త్రీకి 2.1 జననాలుగా ఉందని తెలిపారు. ఇది రాను రాను దీన్ని తగ్గించాలని కోరారు. కుటుంబం నియంత్రణ పద్ధతులలో తాత్కాలిక పద్ధతులను ఉపయోగించాలని, బిడ్డ బిడ్డకు మధ్యన దూరం ఉండేలా చూడాలని, దానికై తాత్కాలిక పద్ధతులు స్త్రీలకు నోటి మాత్రలు, అంతర వంటి ఇంజక్షన్లు ఉన్నాయని, పురుషులకు నిరోదులు వాడాలని తెలిపారు. తాత్కాలిక పద్ధతులు వాడటం వలన స్త్రీల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంబించాలని, అవి స్త్రీలకు టూ బెక్టమీ ,డబుల్ పంచర్ లాప్రోస్కోపిక్ పద్ధతులు. పురుషులకు వేసక్టమీ ,ఎన్ ఎస్ వి పద్ధతులు ఉన్నాయని తెలిపారు. పరిమిత కుటుంబం వలన పిల్లలకు మంచి ఆహారము చదువు మొదలగు సౌకర్యాలు అందుతాయని వాటి వలన పిల్లలు ప్రయోజకులు అవుతారని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మింపబడుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణకు స్త్రీలను కాకుండా, పురుషులను ప్రోత్సహించాలని పురుషులకు సులువైన ఆపరేషన్ వేసక్టమీ ఆపరేషన్ చేయించాలని దానివల్ల స్త్రీల ఆరోగ్యాన్ని రక్షించిన వాళ్ళమవుతామని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ,చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, పరిమిత కుటుంబంతో అనేకమైన లాభాలు ఉంటాయని తెలిపారు. అనంతరము కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన వారికి ,బహుమతి ప్రధానము మరియు ప్రశంసా పత్రము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ద్వారా అందజేయడం జరిగింది. ఇందులో డాక్టర్ సుయేషా బెస్ట్ సర్జన్ జిల్లా ఆసుపత్రి ములుగు, చైతన్య నర్సింగ్ ఆఫీసర్బెస్ట్ అసిస్టెంట్, జిల్లా ఆసుపత్రి ములుగు , గంగా సూపర్వైజర్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగపేట, స్వప్న ఎంపీహెచ్ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్ ములుగు, కనక లక్ష్మీ ఎంపీహెచ్ ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్ ములుగు, శోభా ఆశ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ ములుగు కి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, జిల్లా కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య ,హెల్త్ ఎడ్యుకేటర్లు సంపత్, భాస్కర్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన సూపర్వైజర్స్ సిబ్బంది ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 12 - జూలై - 2024

## పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి

### మహిళలు ఆషాడం సారె సమర్పించారు





నందిగామ (గౌతమ్ న్యూస్): ముందుగా అమ్మవారి రంగుల మండపం(పెద్ద వేప చెట్టు) దగ్గర నుంచి మహిళలు భారీగా పాల్గొని ర్యాలీగా వెళ్లి అమ్మవారికి మరియు సహదేవతలకు ఆషాడం సారే సమర్పించారు అమ్మవారి దేవస్థానంలోని నిత్య కళ్యాణ మండపం వద్ద ఆషాడం సారెను ఉంచి వేద పండితుల మంత్రోచ్ఛర్ణ చేసిన అనంతరం అమ్మవారికి సారెను సమర్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, కె రమేష్ నాయుడు, ధర్మకర్తల మండల చైర్మన్ జంగాల శ్రీనివాసరావు(వాసు), ధర్మకర్తల మండల సభ్యులు, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు, అనంతరం అమ్మవారి దేవస్థానం వారు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని అందరూ స్వీకరించారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి: సీఐ హనీష్





నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నుంద్రు విద్యాసాగర్ అధ్యక్షతన పట్టణంలోని కమ్మ కళ్యాణమండపం నందు హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, పట్టణ సిఐ హనీష్ పాల్గొన్నారు. సివిల్ జడ్జ్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను ఉపయోగించాలని, విధిగా 18 సంవత్సరాలు దాటిన వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, బండికి సంబంధించిన సి బుక్ ఇన్సూరెన్స్ ఉండాలని సూచనలు చేశారు. పట్టణ సీఐ హనీష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు కనీస అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నుండి ప్రాణాన్ని రక్షించుకొనుటకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించండి ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ పొందండి మీ పై ఆధారపడ్డ మీ కుటుంబానికి అండగా నిలవండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, సీఐ హనీష్, బార్ అధ్యక్షులు విద్యాసాగర్, ఎస్సై పండు దొర,ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్, సుధీర్ న్యాయవాది ఎక్కిరాల, రవికుమార్ ,కొమ్మినేని మల్లేశ్వరరావు,సీనియర్ విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.





## పంజాబ్ గడ్డ ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### 8 వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పంజాబ్ గడ్డ 8వ వార్డులో వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్ సూచనతో వార్డులో ప్రజల నివాస స్థలాల మధ్యలో గుంటల్లో నీరు నిలవ ఉండకుండా ఇళ్లల్లో నీళ్ల తోటిల్లో టైర్లల్లో ఇరిగి పోయిన బకెట్లలో విరిగిపోయిన గోళ్ళలో ఉన్న నీటిని తొలగించిన 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకై దోమతెరలు వాడాలని జలుబు జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ చూసిన తో ట్రీట్మెంట్ తీసుకొని పంజాబ్ గడ్డ ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండాలని ప్రజలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్పి స్వరూప అంగన్వాడి టీచర్లు భాగ్యరేఖ,శైలజ,ముంతాజ్ డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకొని అంగన్వాడీలను అభివృద్ధికి చేయాలి

### ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమ భార్గవి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట:శిక్షణ పొందిన అంగన్వాడి టీచర్లు అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమా భార్గవి తెలిపారు. గురువారం శివ్వంపేట లో అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన శిక్షణలో నేర్పించిన అంశాలను అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేస్తూ అంగన్వాడిలా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల సమగ్రాభివృద్ధి, సులభంగా వేగంగా జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి విద్య నేర్పుతామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో విద్యాబోధన చేయాలని సూచించారు. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసి వారు అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు సంతోష, వసుమతి, టీచర్లు శశికళ, లక్ష్మీ, సునీత సక్కుబాయి విజయ, విజయలక్ష్మి మరియు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

### పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలి.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.



ఏటూరునాగారం(మేడారం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మేడారం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మేడారం లోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరం లో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి, పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేడారం గ్రామంలో,



శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఆలయ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం, క్యూ లైన్ లు మంచే పరిసరాలు పరిశీలించారు. చిలుకలగుట్ట, జంపన్నవాగు, మ్యూజియం, కొంగలమడుగు, రెడ్డిగూడెం లను కలెక్టర్ సందర్శించి రెడ్డి గూడెం వద్దనున్న 28 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్యాపాల్ రెడ్డి, మేడారం దేవాలయం ఈ ఓ రాజేందర్, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దారు రవీందర్, ఎం పి డి ఓ, ఎంపిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పాటు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### వనపర్తి ఎమ్మెల్యే పిలుపు





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, లక్షల సంఖ్యలో మొక్కలు నాటడంపై పెట్టిన దృష్టిని వాటిని సంరక్షించే చర్యలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు,వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులోనే ఫారెస్ట్ స్థలంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులలోఇండ్ల వద్ద పంట పొలాల్లో వీలున్నప్పుడల్లా మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు,,అధికారులు వారం వారం మొక్కల సంరక్షణపై రివ్యూ సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు,ప్రకృతిని మనం కాపాడితే అది మనను మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని ఆయన అన్నారు కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సవాయి గూడెం గ్రామ ప్రత్యేకాధికారి నితిష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

### గతంలో ప్రిన్సిపాల్ పై ఉపముఖ్యమంత్రి బట్టికి ఫిర్యాదు చేసిన విద్యార్థి యువజన సంఘం.

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్.

# అవినీతిపై నిజాయితీ విజయం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం కోటా శివశంకర్ ఇది విద్యార్థుల నిరుద్యోగుల విజయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నీ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ గా తన పాత విధులు నిర్వహించాలని ఉత్తర్వులు విడుదల చేసిన హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృస్టినా కి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తుందని భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కళాశాల మొదలైనప్పటి నుంచి కొత్తగూడెం కళాశాల ప్రిన్సిపాల్ వ్యక్తిగత పోకడలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతూ సుమారు 45 లక్షల డబ్బులను తన సొంత అవసరాలకు కళాశాల డబ్బులు వాడుకున్నాడని అదేవిధంగా యారో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యంతో సహారా ఏజెన్సీ యాజమాన్యంతో కుమ్మక్కై ఒక్కొక్క నిరుద్యోగి దగ్గర నుంచి మూడు నుంచి ఐదు లక్షల రూపాయలు వసూలు చేశారని మొదటి విడతలో 32 ఉద్యోగాలు రెండో విడతలో 73 లో 49 ఉద్యోగాలు అక్రమ పద్ధతిలో ఎటువంటి మెరిట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ,జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాకుండా వ్యక్తిగతంగా డబ్బులు ఎవరు ఇస్తే వాళ్లకి పోస్టులు ఇవ్వడంఅదేవిధంగా కళాశాలలో మహిళా విద్యార్థినీలను వేధించడంరాత్రిపూట కళాశాల హాస్టల్లోకి వెళ్లి అక్రమంగా ఫోటోలు తీయడం తదితర ఫిర్యాదులన్నీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకువెళ్లడం జరిగిందని ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలను, విద్యార్థులను వేధించిన ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.ఎల్ లక్ష్మణ్ రావు ని ప్రిన్సిపాల్ బాధ్యతలు నుంచి తప్పిస్తూ ట్రాన్స్ఫర్ చేయడం వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు నిరుద్యోగులకు శుభ పరిణామమని ఇది విద్యార్థుల నిరుద్యోగుల విజయం అనే తెలంగాణ ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంగం ప్రధానకార్యదర్శి కోటా శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు.

# కష్టపడ్డ వారికే పదవులు ఇవ్వాలి




మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): సుదీర్ఘ కాలంగా పార్టీ జెండా మోస్తూ, కష్ట కాలంలో సైతం క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ పార్టీ శ్రేణులను ప్రభుత్వం గుర్తించాలని కార్యకర్తలు కోరారు. గురువారం మెట్పల్లి పట్టణంలోని స్వర్గీయ కొమిరెడ్డి రాములు నివాస పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని పలు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్త రేండ్ల రమేష్ మాట్లాడారు నమ్మిన పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన తమను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించాలని, అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దశాబ్ద కాలంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేశామని, ధర్నాలు, రాస్తారోకోలు, పోలీసుల అరెస్టులతో కేసులపాలయ్యామని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త కృషిని పార్టీ అధిష్టానం విస్మరించకూడదని విజ్ఞప్తి చేశారు. అనంతరం మైనారిటీ నాయకుడు కాజా అజీమ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా బి ఆర్ ఎస్ పార్టీలో పలు పదవులను అనుభవించిన వాళ్లు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి పదవుల కోసం కాచుకు కూర్చున్నారని పార్టీ కార్యకర్తలను కాకుండా, వలస కార్యకర్తలకు పదవులు ఇస్తే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అలాగే పార్టీ అధినేత రాహుల్ గాంధీ, సామాజిక పారదర్శకత పాటిస్తూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి..

సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందించిన సీనియర్ పార్టీ కార్యకర్తల కృషిని గుర్తించి నామినేటెడ్ పోస్టులతో వారికి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కటకం గంగారెడ్డి, న్యాయవాది పొట్ట రాజేశ్వర్, బత్తుల దీక్షిత్, గోనె ప్రసాద్ సంగు గంగాధర్ ఎండి రైసుద్దీన్, ఖలీద్ ,పల్లికొండ ప్రవీణ్, పొట్ట గోపి, ధోనోజు వెంకట్, అశోక్ యాదవ్, అల్లూరి లింగారెడ్డి సింగని మారుతి, తోట భీమయ్య, నరసయ్య, చెరుకు సమ్మయ్య, పరంధాం, షేర్ రాజు, షేర్ భరత్, వంగ అశోక్, కాజా ఆసిఫ్, నాగరాజు, బత్తుల ప్రసాద్, బర్ల వంశీ, పెంట ప్రణయ్, తేలు నరేష్ అంబటి హనుమాన్లు, పొన్నాల ఎల్లేష్, జవిడి రాజారెడ్డి, షేక్ ఇమామ్, పొన్నం మురళి, కంతి హరికుమార్ జాకీర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సునీత భర్తకు అయ్యగారి శ్రీకాంత్ కు 250000/- ఎల్ ఓ సి అందజేత

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రెడ్డి శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త




VEMULA SRINIVASULU
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

The Hon'ble Chief Minister desires that the treatment of Smt A. Sunitha ... to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs 2,50,000/- (Rupees Two Lakh Fifty Thousand Only).

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండలం శబాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి సునీత గారి గుండె ఆపరేషన్ కోసమై రూపాయలు 250000/- ల ఎల్ ఓ సి ని సునీత భర్తకు అయ్యగారి శ్రీకాంత్ కు అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రెడ్డి .ఆపదలో ఆదుకున్న ఆవుల రాజిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,బండారి గంగాధర్ వారాల గణేష్, ప్రశాంత్ నాగేష్, అయ్యగారి నర్సింలు, అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ, వినోద్, వానగారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### ముగ్గురిపై కేసు నమోదు... ఎస్ఐ ఉపేందర్



బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ,బయ్యారంః మండలంను గుడుంబా రహిత మండలం గా చేసేందుకు పోలీసులు జూన్ 30 వరకు మండలంలో గుడుంబా స్థావరాలపై గుడుంబా తయారు చేసే వారిపై నిఘా పెట్టి దాడులు నిర్వహించినట్లు సిఐ రవికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని చింతల తండా, మిర్యాలపెంట గ్రామంలో గుడుంబా స్థావరాలపై సీఐ ఎస్సై ఉపేందర్ తమ సిబ్బందితో 30 లీటర్ల గుడుంబా ,1500 లీటర్ల బెల్లం పానకం ద్వంసం చేసినట్లు తెలిపారు. బాదితులు ముగ్గురిపై ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్థున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనిల్, సతీష్ ,రమేష్ ,శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పిరాఇంపులు కాదు...! నిర్మాణాత్మక ప్రజాపాలనపై దృష్టి పెట్టాలి....!

### బి.విజయ సారథి సిపిఐ జిల్లా కార్యదర్శి




ఆనుకోట జిల్లా/మరిపెడ/**(గౌతమ్ న్యూస్):** పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మాని కాంగ్రెస్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే నిర్మాణాత్మక ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి ప్రభుత్వానికి హితవు పలికారు. సిపిఐ మరిపెడ మండల నిర్మాణ సమావేశం మల్లెపాక యాకన్న అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.విజయ సారథి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజారంగ సంస్థల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి ప్రజా సంపదను దోచిపెడుతున్నారని కార్మికుల హక్కులను కాలరాస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, నిత్యవసర వస్తువుల ధరలువిపరీతంగా పెరిగినప్పటికి చోద్యం చూస్తూ, ఆర్ఎస్ఎస్ ఎజెండాతో ఫాసిస్ట్ పాలన వైపు అడుగులు వేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడను రెవిన్యూ డివిజన్ గా, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, పోగుల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ రషీద్, పోలెపాక వెంకన్న, నారాయణ, అంజి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

### టి జె యు జిల్లా అధ్యక్షులు ఎం డి. షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా**(గౌతమ్ న్యూస్):** యాదాద్రి భువనగిరి లో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ అన్నారు . విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజఫసివుద్దీన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల లోని పోస్టులన్నీ అభ్యర్థి అర్హత మరియు ప్రతిభ ఆధారంగానే భర్తీ చేస్తాం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేత తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్: ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వం మెడికల్ కళాశాలలో 155 పోస్టుల భర్తీ కొరకై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే . దాని కొరకై 5000 మంది కి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు... మెరిట్ ఆధారంగా పోస్టులు ఫిలప్ చేయడానికి సమాయత్తమవుతున్న సందర్భంలో సంబంధిత ఏజెన్సీ వారు పోస్టుల భర్తీ కి సంబంధించిన నోటిఫికేషన్ ను జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ చేయరాదని , తమ ఏజెన్సీ ద్వారానే పోస్టుల భర్తీ జరగాలని , జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వేసిన నోటిఫికేషన్ ను సవాలు చేస్తూ హైకోర్టు కు వెళ్లడం జరిగినది.. అయితే దానికి సంబంధించి ఇక్కడ జరిగిన పరిణామాలను ఎందుకు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ వేయవలసి వచ్చినదో దానికి కావలసిన పూర్తి సమాచారాన్ని మనం హైకోర్టుకు విన్నవించటం జరిగినది. దానిపై కోర్టు వారి ఆదేశం కోసం ఎదురు చూడటం జరుగుతుంది . ఏది ఏమైనప్పటికీ ఈ పోస్టులన్నీ అభ్యర్థుల అర్హత మరియు ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయడం జరుగుతుంది. ఇది అందరూ గమనించగలరు...అయితే ఈ పోస్టుల భర్తీ ఆలస్యం అవుతున్న దశ లో కొందరు నిరుద్యోగులను ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది...కావున నిరుద్యోగులు ఎవ్వరూ దళారుల మాటలు విని మోసపోవద్దని తెలియచేస్తున్నాను...ఈ పోస్టులు అన్నీ మెరిట్ ఆధారం గానే , వారి అర్హత ఆధారం గానే భర్తీ చేయబడతాయి...కావున డబ్బులు ఇస్తే ఉద్యోగం వస్తుందనే అపోహలో నిరుద్యోగులు మోసపోవద్దు. ఒకవేళ మేము కోర్టుకు వెళ్ళాము కాబట్టి పోస్టులు మేమే ఫిలప్ చేస్తాము అని ఏజెన్సీ వారు అభ్యర్థుల నుంచి డబ్బులు అడిగినా లేదా జిల్లా అధికారుల నుంచి పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది కాబట్టి మేము జిల్లా అధికారులతో మాట్లాడి మీకు పోస్ట్ ఇప్పిస్తాము , మాకు డబ్బులు ఇవ్వండి అని ఎవరైనా దళారులు అభ్యర్థులను సంప్రదించినా , అస్సలు డబ్బులు ఇవ్వరాదు .అలా దళారులకు కానీ ,ఇతర వ్యక్తులకు గానీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో కోరారు.. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ లో కంప్లయింట్ చేయాలని తెలియచేసారు...ఒకవేళ ఎవరైనా నిరుద్యోగుల నుంచి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని , ఈ సందర్భంగా డబ్బులు తీసుకున్న వారినే కాకుండా డబ్బులు ఇచ్చిన వారు కూడా శిక్షార్హులే అని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

# జర్నలిస్టులే పోలీసుగా వివరించి అన్ని విధాల సమాచారం అందించాలి

### మీడియా వారి ద్విచక్ర వాహనాలకు స్పెషల్ కోడింగ్ ఏర్పాటు చేస్తాం

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేసేందుకు

### మీడియా, పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలి

### జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తాం

### ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి మీడియా

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




మానుకోట జిల్లా ప్రతినిధి **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ప్రింట్ - ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. పూర్తి స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని పరిస్థితులపై పరస్పరం మాట్లాడుకున్నారు. శాంతి భద్రతలకు, చట్టానికి విఘాతం కలిగించే అంశాలు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రదానంగా చర్చించారు. మీడియా సహాయ సహకారాలతో పలు సామాజిక రుగ్మతలపై ప్రజలలో అవగాహన కల్పించి, సమాజంలో ప్రతి ఒక్కరినీ చైతన్యపరిచి మంచిమార్పు తీసుకొని రావాలనే ఆలోచనతో ఉన్నామని ఎస్పీ రాంనాద్ కేకన్ అన్నారు. మీడియా వారి ద్విచక్ర వాహనాలకు స్పెషల్ కోడింగ్ ఏర్పాటు చేస్తాం. ఎవరు పత్రిక, ఛానల్స్ రంగాలలో ఎవరు పనిచేస్తున్నారో, తెలుసుకోవడానికి ప్రతి ద్విచక్ర వాహనానికి ప్రెస్ అనే నేమ్ ప్లేట్ కాకుండా, అతిత్వరలో బార్ కోడింగ్ ఏర్పాటు చేస్తాం. మీడియా మిత్రులు ఒక పోలీస్ అధికారిగా వ్యవహరించి, ఇక్కడ ఎలాంటి అన్యాయం జరిగినా, దొంగతనాలు, అక్రమాలు జరుగుతే నా దృష్టికి తీసుకురావాలి, మీరు ఎలాంటి



సమయంలోనైనా నాకు ఫోన్ చేయవచ్చు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలని కోరారు. త్వరలోనే మీడియా, పోలీస్ జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సమావేశం లో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో లా-అండ్ ఆర్డర్ సమస్యలు , అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకోసం, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడి కోసం మీనుండి నిరంతరం సమాచారాన్ని, సలహాలను ఆహ్వానిస్తున్నామని, పరిదులకు లోబడి జిల్లాలో మీడియా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని, అక్రమ దందాలు చేసే వారిని వదిలిపెట్టేది లేదు, మీకు ఎలాంటి సమాచారం వచ్చిన నా దృష్టికి తీసుకురండి. జర్నలిస్టులు ఒకటే అని గుర్తుంచుకోండి అని ఎస్పీ అన్నారు. మీడియా ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించి, స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్ కు జర్నలిస్ట్ లు ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో, సమాజహిత కార్యక్రమాల నిర్వాహణలో తమ సంపూర్ణ సహకారం ఉంటుందని సమావేశంలో పాల్గొన్న జర్నలిస్ట్ లు తెలిపారు.

# సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పర్యటించిన

### వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రెటరీ, కేంద్ర ప్రబారి అధికారి డాక్టర్ యోగితా రానా ఐఏఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సంపూర్ణత అభయాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లో పర్యటించిన డాక్టర్ యోగితా రానా ఐఏఎస్ వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారి అధికారి,సంపూర్ణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గురువారం వ్యసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారీ అధికారి డాక్టర్ యోగితా రాణా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా సింగభూపాలెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. అక్కడ ఇంజనీరింగ్ అధికారులను డ్యామ్ కు ఎన్ని నిధులు మంజూరు అయినవి, ఎంతవరకు పనులు పూర్తి అయినవి అడిగితెలుసుకున్నారు. అక్కడ వున్న రైతులతో ఆమె మాట్లాడుతూ చెక్ డ్యామ్ పనుల నాణ్యత ఎలావుందీ ఎన్ని నిధులు మంజూరు అయినది ఎంతవరకు ఖర్చు అయినది తెలుసా అని అడిగి, ఇది మీ డబ్బులతో నిర్మిస్తున్న డ్యామ్ మీరు అధికారులని అడిగి తెలుసుకొని, పర్యవేక్షించాలి అని అన్నారు. చెక్ డ్యామ్ కు ఇరువైపులా మొక్కలు నాటాలి అన్నారు.రైతులు చెక్ డ్యామ్ అవతల వైపు కు వెళ్ళడానికి మరియు పంటను తరలించాడని సరైన రహదారి లేదని రహదారి మంజూరు చేయవలసిందిగా కోరగా జిల్లా కలెక్టర్ ను పరిశీలించలసిందిగా ఆమె కోరారు. కలెక్టర్ రేపు ఎంపీడీఓ వస్తారు వచ్చి ప్రణాళిక తయారుచేస్తారు అని చెప్పారు. అనంతరం వేపలగడ్డ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీంచారు. అక్కడ వున్న మంచింటి వసతి ని పరిశీలించారు. అక్కడ వున్న గర్భిణీస్త్రీలు, పిల్లలతో ముచ్చటి%శీ%చారు. గర్భనిస్త్రీలతో మాట్లాడి వారికి పోషక ఆహారం, టీకాలు సమయానికి వేస్తున్నారా అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలను ఇప్పుడు ఎన్నో కాన్పు అని సరైన పోషకాహారం తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రెండవ కాన్పు అని చెప్పగా మొదటి కాన్పు ఎక్కడ చేయించుకున్నారు, సిజేరియనా, నార్మల్ డెలివరీ నా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిజేరియన్ అని చెప్పగా ఎందుకు సిజేరియన్ చేపించుకున్నారని ఏ ఆసుపత్రిలో చూపించుకున్నారని అనగా ప్రైవేటు ఆసుపత్రిలో అని బదులిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ కి అధిక ప్రాధాన్యత ఇస్తారని అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలను వారికి అందించే పోషక ఆహారం వివరాలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో మొక్కను నాటారు. సర్వారం గ్రామంలోని ప్రాథమిక వైద్య కేంద్రం ను సందర్శించారు. అక్కడ ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లను వారు అందించే సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. హై రిస్క్ రిజిస్టర్ లో నమోదు సరిగా లేదు అని గమనించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మందుల పట్టికను పరిశీలించి అందులోని మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న మందుల పట్టికను తెలుగులో అందరికీ అర్థమయ్యే విధంగా బయట బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లోమహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణకు ఏర్పాటుచేసిన కేంద్రమును ప్రారంభించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలోని ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శంగా మన జిల్లా ఉండాలి: డాక్టర్ యోగితా రానా ఐఏఎస్ వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారీ అధికారి. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో యోగితా రాణా ఐఏఎస్ జితేష్ వి పాటిల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శవంతంగా మన జిల్లాఉండాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని నా యొక్క మొదటి పోస్టింగ్ భద్రాచలం లో చేశానని, జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. జిల్లా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గుండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను 100% సాధించాలని తెలిపారు. జాతీయ స్థాయిలో మన జిల్లాకు అవార్డులు సాధించాలని ఆమె తెలిపారు. వైద్యశాఖ అధికారులు మరియు మహిళా శిశు సంక్షేమ అధికారులు సమన్వయంతో పనిచేసే తక్కువ బరువు మరియు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లలను పోషకాహార లోపం నుండి ఆమె తెలిపారు. దీనికి గాను ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1,85,000 మంది రైతులు ఐదు లక్షల 56 వేల ఎకరాల భూమి సాగులో ఉందన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించగా ప్రతి రైతు భూమి కి భూసార పరీక్షలు నిర్వహించాలని, కొత్తగూడెంలో భూసార పరీక్ష కేంద్రాని త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అప్పటివరకు వ్యవసాయ కళాశాలలోని పరీక్ష కేంద్రం ద్వారా భూసార పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో అంధ , మూగా మరియు చెవిటి పిల్లల కోసం ప్రత్యేక ఛాంబర్ ను ఏర్పాటు చెయ్యాలి అని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభారీ కార్యదర్శి పవన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కె.వి.కె సైంటిస్ట్ డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు,సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్య శాఖ అధికారి చంద్రమౌళి, వ్యవసాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్జునరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మహిళా శిశు సంక్షేమ అధికారి వేల్పుల విజేత, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, గుండాల ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీను భార్యకు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలి



నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): ఇటీవల పై అధికారుల ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ శ్రీరాముల శ్రీను నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో పుట్టి ఉద్యోగరీత్యా ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీరాముల శ్రీను భార్యకు గ్రూప్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలని గురువారం నాడు నర్సంపేట లో నిర్వహించిన సమావేశంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడం సహజమే అయినా గౌరవప్రదమైన గ్రూప్ 1 స్థాయి ఉద్యోగమిచ్చి అణగారిన వర్గాల వారికి న్యాయం చేయాలని శ్రీను బతికి ఉంటే ఇంకా ఉన్నత పదవులు పొందేవాడని అన్నారు ఈ కార్యక్రమంలో సామాజికవేత్త శరత్ సమర్ ,సింగర్ యోజన ,మహేందర్ ,పతంగి భాస్కర్ ,మారం స్వరూపలతోపాటు పలువురు పాల్గొన్నారు..

## యూనివర్సల్ యోగా సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



నందిగామ (గౌతమ్ న్యూస్): గురు పౌర్ణమి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తేది : 11 - 7 - 2024 గురువారం నుండి 21 - 7 - 2024 వరకు యూనివర్సల్ యోగా సెంటర్ వారి ఆధ్వర్యంలో కాల్ నెం: 9603022042 యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు , మహిళా యోగా గురుజి కన్నేటి అశ్విని వారి శిక్షణ లో ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఆసక్తి కలిగిన యోగ సాధకులు ఈ ఉచిత యోగ క్లాసులు వినియోగించుకోగలరు.ఇతర వివరాలకు యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు



## జిల్లాలోని ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉపాధ్యాయులను నియమించండి

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో జిల్లాలో అవసరం ఉన్న చోట ఉపాధ్యాయుల్ని వెంటనే సర్దుబాటు చేయాలి డిఈఓ రామారావు కి వినతి పత్రం సమర్పించిన పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకాబద్రి నారాయణ. జిల్లాలోని ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉపాధ్యాయులను నియమించండి. అని ఈ విషయాను సారముగా తమతో విన్నవించునది ఏమనగా, ప్రధానముగా ఉన్నత పాఠశాలలో లెక్కలు, ఫిజిక్స్ సైన్స్, ఇంగ్లీష్ బోధించుటకు ఉపాధ్యాయులు లేరు. ఈ విధముగా జిల్లాలో అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది కావున జిల్లాను యూనిట్ గా తీసుకుని ఉపాధ్యాయులను అవసరం ఉన్నచోట వెంటనే నియమించగలరని . ఈ నెలలోనే ఎఫ్.ఏ.ఐ పరీక్షలు కూడా నిర్వహించాల్సి ఉన్నది. కావున దయచేసి వెంటనే నియమించగలరని విజ్ఞప్తి చేసిన పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ, పి ఆర్ టి యు జిల్లా పరిధిలో ఉన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్టు అద్భుత తీర్పు


### జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు ఇస్తున్న ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్ష, పది వేల జరిమానా విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం సుభాష్ స్ట్రీట్ కి చెందిన గొల్లపల్లి ఆగ్నేష్ గోంషా భుజక్షో అను వివాహిత తన భర్త గొల్లపల్లి ప్రవీణ్ తండ్రి బాలచందర్ వేధింపులకు గురి చేస్తున్న కారణంగా 2019 సంవత్సరంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా,(ఆశ వర్కర్) పుచ్చకాయల బేబీ రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పరిశీలించిన అనంతరం (ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ :246/2029- ఐపీసీ 304-బి) ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డోర్నకల్ సుభాష్ స్ట్రీట్ కు గొల్లపల్లి ప్రవీణ్ అనే యువకుడికి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు పది వేల జరిమానా విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు, కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

## ఓయూ గిరిజన నేతకు శుభాకాంక్షలు తెలిపిన

### డాక్టర్ పిడమర్తి రవి, మువ్వా విజయ్ బాబు



మానుకోట /హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ని జన్మదిన సందర్భంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఓయూ గిరిజన రాష్ట్ర నేత డాక్టర్ బబానోత్ సంజీవ్ నాయక్. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ కార్యాలయంలో ఎంకేజీ గ్రూప్స్ అధినేత, యువ ఎన్నారై, డాక్టర్ బి. రవీందర్ నాయక్ తో కలిసి నా జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఆశీర్వాదం తీసుకున్నారు.

## అనురాధ కుటుంబాన్ని పరామర్శించి

### 25కేజీ ల బియ్యం ఆర్థిక సాయం చేశారు చేసిన యువకులు




కేసముద్రం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో జిలకర సునీత -సురేష్ దంపతులైన కూతురు జిలకర అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది గ్రామస్తులు పేద కుటుంబంనికి 25కేజీ బియ్యం ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైల్ల వెంకటేష్ ఎడ్ల రాజు వనం భార్గవ్ మెల్ల కుమారు మెక్కల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి (గౌతమ్ న్యూస్): చెన్నాపురం, ఎర్రంపాడు, బత్తినపల్లి, బట్టిగూడెం గ్రామాల ఆదివాసి ప్రజలకు పోలీసుల అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన చెన్నాపురం,ఎర్రంపాడు,బత్తినపల్లి,బట్టిగూడెంలోని ఆదివాసి ప్రజలకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఎర్రంపాడు, బత్తినపల్లి, బట్టిగూడెం గ్రామస్తులకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసి వారిని చెన్నాపురం గ్రామానికి తరలించడం జరిగింది.చెన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.సుమారుగా 150 కుటుంబాలకు నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు.అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు దుస్తులు,బిస్కెట్ ప్యాకెట్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ రోజు తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదివాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.వర్షాకాలం కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండడం వలన దోమలు అధికమై మలేరియా,డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం చెన్నాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో ఎస్పీ ముచ్చటించారు.నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.అతి త్వరలోనే చెన్నాపురం,పూసుగుప్ప గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని,మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ మెడికల్ క్యాంపునకు సహకరించిన వైద్య బృందానికి మరియు చర్ల పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,పీవీఎన్ రావు మరియు చర్ల %జఎజ% వైద్యులు సాయి వర్ధన్,పెడియాట్రిక్ వైద్యులు విజయా రావు,జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్స్ లోకేష్,దివ్య గైనకాలజీ వైద్యురాలు శ్రీకాంతి మరియు తదితరులు పాల్గొన్నారు. పూసుగుప్ప మరియు ఉంజుపల్లి సిఆర్పిఎఫ్ క్యాంపులను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలైన ఉంజుపల్లి మరియు పూసగుప్ప లోని సిఆర్పిఎఫ్ క్యాంపులను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిషేధిత సిపిఐ మావోయిస్టుల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అవసరమతంగా ఉండాలని సూచించారు.ఈ రెండు క్యాంపులలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం అక్కడ అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని అన్నారు.



# కాన్పుల మధ్య దూరం, తల్లి, బిడ్డలకు శ్రేయస్కరం

### ప్రత్యమ్నాయ తాత్కాలిక పద్దతులను వైద్యులు ప్రోత్సహించాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ప్రపంచ జనాభా దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యలయంలో వైద్యాధికారులకు, సూపర్వైజర్స్ తో ఏర్పాటు చేసిన ర్యాలీ, కార్యక్రమములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి ఒక బిడ్డతో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్న దంపతలలో లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసిన చాగంటి



ఉమ, నాగరాజు దంపతులు, అదేవిదంగా తాత్కాలిక గర్భ నిరోధక పద్దతులైన ఐయ్యూడి వేయించుకున్న బానొత్ సునీత, రవి దంపతులను, మరియు అంతర ఇంజెక్షన్ ఒక సంవత్సరము నుండి వాడుతున్న సిహెచ్ శారధ, బుచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించి వారికి ప్రభుత్వం తరుపున 1000 రూపాయల నగదు పారితోషికం అంధించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ ఆరోగ్యకరమైన సమయం మరియు కాన్పుల మధ్య దూరం, తల్లి, బిడ్డలకు శ్రేయస్కరం అనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు నివ్వడం జరిగిందని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వలన సగటు స్త్రీ సంతానోత్పత్తి రేటు ( టి.ఎఫ్.ఆర్.) 1.6 తో దేశం సగటుతో (2.3) పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నామని ప్రస్తుతం శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులైన వ్యాసెక్టమీ, టూబెక్టమీలతో పాటు "ప్రత్యమ్నాయ తాత్కాలిక పద్దతులను " ప్రోత్సహించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నదని పురుషులు ఎటువంటి అపోహలకు లోనవకుండా కోత, కుట్టు లేని ఎన్ఎస్వి ఆపరేషన్ కు ముందుకు రావాలని, వివాహ వయస్సును పెంచడం, మొదటి బిడ్డ కోసం కనీసం 2 సంవత్సరాల వ్యవధి పాటించడం, మొదటి, రెండవ బిడ్డ మధ్య కనీసం 3 సంవత్సరాల వ్యవధి కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులైన నోటి మాత్రలు ఛాయ నోటి మాత్రలు కాపర్.టి - 375, 380- ఎ ఎం.పి.ఎ ఇంజక్షన్ అంతర ఇంజెక్షన్ లను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, మాత శిశు సంరక్ష ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బిందుశ్రీ, గార్ల సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేశ్, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, విజయ్ కుమార్, మాస్ మీడియా అధికారి ప్రసాద్, రావు, సిహెచ్ఓ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య విద్యా బోధకులు మహేందర్ రెడ్డి, రాజు, గీత, హెచ్ఈఓ రామకృష్ణ, ఎల్డి కంప్యూటర్ అరుణ్, సూపర్వైసర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# తొర్రుర్ ఎస్ఐ పాలకుర్తి ఎమ్మెల్యే పి.ఏ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ఇది ప్రజాపాలన నా లేకపోతే రాచరిక పాలన నా......?

### లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

మానుకోట జిల్లా /తొర్రుర్ (గౌతమ్ న్యూస్): పాలకుర్తి ఎమ్మెల్యే మిమ్మల్ని గెలిపించింది మీ పీఏనా లేకపోతే పాలకుర్తి ప్రజలా.....?, ఎమ్మెల్యే పి.ఏ పోలీస్ స్టేషన్ లో పెత్తనం ఏంది......? - పోలీస్ స్టేషన్ లో ఎస్సై ముందే లంబాడి యువకుడినీ చెప్పారని బూతులు తిట్టి నీ సంగతి చూస్తా అంటూ బెదిరింపులు, ఎమ్మెల్యే పి.ఏ ప్రోద్బలంతో తొర్రూరు ఎస్సై అకారణంగా, దారుణంగా యువకుడిని కొట్టడం జరిగింది. రాష్ట్రంలో ఎస్సి,ఎస్టీ లకు రక్షణ కరువు, ఎస్సై, ఎమ్మెల్యే పీ.ఎ పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయకపోతే ఎల్హెచ్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు తప్పవు, సురేష్ బాబు చేసిన తప్పేంటి.....?, అకారణంగా లంబాడీ యువకుడు పై చేయి చేసుకున్న తొర్రూర్ ఎస్సై మరియు పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తొర్రుర్ సన్నూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. పోలీస్ ట్రైనింగ్ లలో ఎక్కడైనా ప్రజలను కొట్టాలని, బండ బూతులు తిట్టాలని మీకు నేర్పించారా....? అని భీమా నాయక్ ప్రశ్నించారు. తొర్రూరు పట్టణం వెలికట్టే కు చెందిన మాలోతు సురేష్ బాబు నాయక్ అనే యువకుడు విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, లంబాడి హక్కుల పోరాట సంఘంలో జిల్లా అధ్యక్షుడుగా



పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోషల్ మీడియా సురేష్ బాబు ఎమ్మెల్యే పి.ఏ ను ప్రశ్నించాడు.....? ఎమ్మెల్యే పి.ఏ నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఎస్సై ముందే భయభ్రాంతులకు గురిచేసి, చెప్పరాని బూతులు తిడుతూ, నీ అంతు చూస్తా అంటూ బెదిరించడం జరిగింది, ఈ విషయంపై ఎస్ఐ సురేష్ బాబును పోలీస్ స్టేషన్కు పిలిపించి అకారణంగా దారుణంగా కొట్టడం జరిగింది. నేను కొట్టినట్టు బయట చెప్తే నువ్వు మిగిలినవు అంటూ ఎస్సై బెదిరించడం జరిగింది. అసలు కొట్టే హక్కు ఎస్ఐకి ఎవరు ఇచ్చారు...? లంబాడీ యువకుడి పై చేయి చేసుకోవడమే కాకుండా, బండ బూతులు తిట్టాడు, తక్షణమే ఉన్నత పోలీసు అధికారులు స్పందించి ఆ ఎస్సై ను సస్పెండ్ చేసి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత గిరిజనులపై రక్షణ లేకుండా పోతుందని, దళిత ఎస్సై మరణం సంఘటన మరువక ముందే లంబాడీ యువకుడు పై చిత్రహింసలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, జిల్లా నాయకులు శ్రీను నాయక్, సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ఎమ్.సిపిఐ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా నాయకులు శివవర్మ నాయక్, రాములు, రాజేందర్, రవీ, సరోజ, ధ్వలి, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్.సి.ఓ కార్యాలయం ముందు ధర్నా

### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన కేసముద్రం గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్.సి.ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్సిఓ రాజ్యలక్ష్మి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఘటన నిన్న సాయంత్రం జరిగిన అక్కడున్న ప్రిన్సిపాల్ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయిని హాస్పిటల్ కి తరలించి, బయటకు తెలవకుండా వ్యవహరించిందని అన్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే ఆ అమ్మాయి ఆత్మహత్యానికి ప్రయత్నించిందని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో సమస్యల పట్ల చెబుతున్న కనీసం శ్రద్ధ పెట్టకుండా ప్రిన్సిపల్, ఆర్.సి.ఓ వ్యవరిస్తున్నారని అన్నారు. గిరిజన జిల్లాలో గిరిజనులకు బాలికకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ ఘటనకు కారణమైన ప్రిన్సిపల్ను సస్పెండ్ చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులతో కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సూర్యప్రకాష్ నాయక్, గంధసిరి జ్యోతి బస్సు, భాను, సింహాద్రి, కుండ్ల రాకేష్, రాజేష్, ప్రవీణ్ పాల్గొన్నారు

## పోడు సమస్యలను పరిష్కరించాలని ఫారెస్ట్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం




బయ్యారం(గౌతమ్ న్యూస్): ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం మహబబాబాద్ జిల్లా ఫారెస్ట్ డిఎఫ్ఓ ను కలిసి బయ్యారం మండలం కాచనపల్లి గ్రామస్తులు పడుతున్న పోడు భూముల సమస్యల గురించి డీఎఫ్ఓ వివరించి , మండల పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారులను ఆదేశించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మిర్యాలపెంట ఎంపిటిసి సనప సోమేశ్ , కొయ్యగూడెం మాజీ సర్పంచ్ పూసం రమేష్ ఇల్లందు వ్యవసాయ మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గార్ల సొసైటీ చైర్మన్ దుర్గ ప్రసాద్, మూల మధుకర్ రెడ్డి, కోడి అరుణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొనారు



# ప్రేమ వివాహం వల్ల తల్లిదండ్రులను పొట్టన పెట్టుకున్న కన్న కూతురు

### మూడు నెలల కింద జరిగిన పెళ్లి వివాహం





చెన్నారావుపేట మండల్ పాపయ్యపేట శివారులో 16 చింతల్ తండాలో తల్లిదండ్రులను పొట్టన పెట్టుకున్న కన్న కూతురు దీనికి కారణం ప్రేమ వివాహం తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్ సుగుణ తో పాటు కన్న కొడుకు మదన్ కూతురు దీపికపై మధ్యరాత్రి ఒకటిన్నర సమయం తెల్లవారితో దాడి చేశారు మానతి సుగుణ అక్కడికక్కడే మృతిచెందగా శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు కుమారుడు కూతురు తీవ్ర గాయాల పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు చేశారు దీనికి కారణం ప్రేమ వివాహారమే మేకల బన్నీ అనే వ్యక్తి దారుణానికి పాల్పడ్డట్టు బంధువులు ఆరోపణలు చేశారు

## మేకల నాగరాజు అనే ఉన్మాదిని నడి రోడ్డు పై ఊరి తీయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్



వరంగల్ (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావు పేట ఎల్లయగూడెం 16 చింతల్ తండా లో ప్రేమోన్మాది మేకల నాగరాజు అలియాస్ బన్నీ, అనే యువకుడు తన ప్రేమకు దీపిక తల్లి తండ్రులు ఒప్పుకోవడం లేదని మా ప్రేమకు అడ్డువస్తున్నారని రాత్రి 1:30 సమయంలో అమ్మాయి కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో కత్తితో దాడి చేసి అమ్మాయి తల్లి తండ్రులు లను హత మార్చడం జరిగింది .దీపిక.దీపిక సోదరుడు ను హన్మకొండ ఓ ప్రైవేట్ హాస్పటల్ లో పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా అజ్మీర వెంకట్ మాట్లాడుతూ దీపిక కుటుంబం పై దాడి చేసి హతమార్చన ప్రేమోన్మాది ఉన్మాది తక్షణమే ప్రజా క్షేత్రం లో ఉరి తీయాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ప్రేమ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ బాలికలపై అత్యాచారాలు మానభంగాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా భావిస్తావున్నాం రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోతా ఉంది ప్రేమను మాదా ముసుగులో మహిళలపై దాడి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని వారిని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్. మూడ్ రవి నాయక్. శ్రీనివాస్ నాయక్. భాస్కర్ నాయక్. మోహన్ నాయక్ .వసంత నాయక్ అభివర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేట ను సందర్శించిన

### వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా నూతనంగా ఎంపికైన పాలాయి శ్రీనివాస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటను గురువారం నాడు సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ను కలిశారు మరియు కళాశాల అభివృధి గురించి తెలుసుకొన్నారు. ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థులు అభివృద్ధి కొరకు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రము లో గ్రామీణ ప్రాంతం లో న్యాక్ "%ూ% " గ్రేడ్ మరియు అటానమస్ హొదా పొందిన మొదటి కళాశాల నర్సంపేట డిగ్రీ కళాశాల అని తెలిపారు. ఈ విజయం పొందడం పట్ల పాలై శ్రీనివాస్ ప్రిన్సిపాల్ ను మరియు కళాశాల సిబ్బందిని అభినందించారు మరియు సంతోషం వ్యక్తం చేసారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులు కళాశాలలో చేరి తమ ఉజ్వల భవిష్యతుకు బాట వేసుకోవాలని సూచించారు. కళాశాల అభివృద్ధి మరియు విద్యార్థుల ప్రయోజనం కొరకు తానూ ఎల్లపుడు తన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాలాయి శ్రీనివాస్ ను పుష్ప గుచ్చం మరియు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఐ.క్యూ.ఏ.సి సమన్వయకర్త డాక్టర్ ఏ శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఐ శివనాగశ్రీను, యల్ సత్యనారాయణ, డాక్టర్ బి విష్ణు కుమార్, యం. సమ్మయ్య, డాక్టర్ లకన్ సింగ్, యం నరేందర్, డాక్టర్ టి సుమతి, డాక్టర్ యం శైలజ, డాక్టర్ బి రమేష్, పి త్యాగయ్య, డాక్టర్ వి పూర్ణచందర్, బి. వీరన్న, డాక్టర్ ఆర్ కుమారస్వామి, బి రమేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి యన్ స్వరూప రాణి, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాడీ బిల్డర్ సోహైల్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో ప్రముఖ బాడీ బిల్డర్, మిస్టర్ తెలంగాణ విజేత మహ్మద్ సోహైల్ (23) గురువారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు మహ్మద్ సోహైల్ అతని స్నేహితుడు మహ్మద్ ఖదీర్‌తో కలిసి జూన్ 29వ తేదీన సిద్దిపేట నుంచి మిరిదొడ్డి వైపునకు బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌పై వేగంగా వెళ్తుండగా అదుపుతప్పి స్క్రాప్ ఆటో ను ఢీకొట్టాడు. ఈ యాక్సి డెంట్‌లో తీవ్రంగా గాయప డిన అతను.. హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సోహైల్ అనేక జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, దక్షిణ భారత స్థాయి బాడీ బిల్డింగ్ ఛాం పియన్‌షిప్‌లను గెలుచుకు న్నాడు. మిస్టర్ తెలంగాణ ఛాంపియన్‌షిప్ లోనూ విజేతగా నిలిచాడు. బాడీ బిల్డింగ్‌లో గొప్ప భవిష్యత్తు ఉన్న సోహైల్.. ఇంత చిన్నవయసులోనే మరణించడం పట్ల అతని కుటుంబసభ్యులు, స్నేహి తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## ఉస్మానియాలో జర్నలిస్ట్ లపై దాడి అమానుషం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటిలో జరుగుతున్న నిరుద్యోగ నిరసనలో ఓయూ పోలీసుల అత్యుత్సాహం పట్ల తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి, ప్రధాన కార్యదర్శి ఎం. శివ కుమార్ లు విచారం వ్యక్తం చేశారు. పోలీస్ లాఠీ దెబ్బలకు నిరసనకారులతో పాటు జర్నలిస్ట్ లపై లాఠీ ఛార్జ్ చేయడం పట్ల యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తుంది. జర్నలిస్ట్ అని చెప్పినప్పటికీ ఓయూలో పోలీసులు చేసిన చర్యలు దుర్మార్గ కుట్రపూరిత వాతావరణం తలపిస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఏ కఠిన ఆదేశాలు లేకున్న గత ప్రభుత్వపు ఆనవాళ్లు ఉన్న పోలీసు అధికారులు కావాలని తమ సిబ్బందిని లాఠీ ఛార్జికి పురామాయించినట్లు కనబడుతుందని అటువంటి అధికారులు తమ తప్పుడు విధానాలు మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. లాఠీ దెబ్బలకు సొమ్మసిల్లి పడిపోయిన జీ న్యూస్ రిపోర్టర్ శ్రీ చరణ్ కి కనీసం చికిత్స చేపించకుండా రోడ్డుపై వదిలేసి వెళ్లిన పోలీస్ చర్యలను రాష్ట్ర యూనియన్ ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకుపోతుందని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని, గత ప్రభుత్వపు అన్నావాళ్లు ఉండి ఇటువంటి చర్యలకు పూనుకుంటున్న అధికారులను గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ డిమాండ్ చేస్తుందని డి. వై. గిరి, శివ కుమార్ లు అన్నారు. ఓయూ ఘటనలో గాయాలపాలైన జర్నలిస్ట్ లకు చికిత్సతోపాటు రిపోర్టర్ శ్రీ చరణ్ కి పరిహారం ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. జర్నలిస్ట్ లు సైతం విధి నిర్వాహణలో గుర్తింపు కార్డులు మెడలో ధరించాలని, నిరసనలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని యూనియన్ కోరుతుంది.

# ఆషాఢ మాసంలో ఆడపడుచుల తొలకరి పండుగ బోనాల పండుగ

బయ్యారం(గౌతమ్ న్యూస్): తెలుగు పండుగల్లో ఒకటైన బోనాల పండుగకు పూర్వం నుండి ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని పూజించే పండగే బోనాలు. ఈ సంవత్సరం ఆషా మాసం జూలై 6న ప్రారంభమైంది. జూలై 7వ తేదీ నుంచి బోనాలు ప్రారంభమయ్యాయి. పల్లె ప్రకృతి పర్యావరణంలో తొలకరి చినుకుల తొలి జల్లులు ఎన్నో మార్పులు నాంది పలుకుతాయి. నేల పదును రైతు దుక్కిటెడ్లతో దుక్కి దున్నుతాడు. బంగారు పంటలు పండాలని రైతుగా అతని కలలు మొలకెత్తే నేల, అవి ఫలించే మొక్క ప్రకృతే, దేవతగా ఆరాధిస్తాడు. తొలకరి జల్లుకు తొలిసాలు దున్నడంతో సేద్యం పని మొదలవుతుంది. పల్లెల్లో రైతు తీసుకునే ఆ నిర్ణయం అన్ని కులాలవారి ఇండ్లలో సంతోషాలు తెస్తుంది. వడ్రంగి వ్యవసాయ సామగ్రిని ,కమ్మరి కొలిమిలో లోహపు వ్యవసాయ పనిముట్లకు రూపాన్ని ఇస్తాడు. పంట పండితేనే కూలీలకు చేతినిండా పని. వాళ్లకు చెరువే ఆదరవు. ఆ చెరువు నీళ్లతో పొంగిపొర్లుతుంటే





ముత్రాసి వలకు చేపల వేటకు ఉపాధి. ఊరి మురికినంతా వదిలించే చాకలికి, కుండలు చేసే కుమ్మరికి కూడా చెరువు నీళ్లే ఆధారం. అందుకే చెరువును నింపి సల్లంగ చూడమని ప్రకృతిని కోరేందుకు ఊరంతా కదిలివస్తుంది నెత్తిపై బోనంతో . కాబట్టే, బోనాల జాతర ఊరి నిర్మాణాన్ని బట్టి జరుగుతుంది.

### బోనాల పండుగ ఆషాడ మాసంలోనే ఎందుకు చేస్తారు?


పురాణాల ప్రకారం ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళ్తుందని నమ్ముతారు. అందుకే ఈ పండుగ సమయంలో పెళ్ళైన ఆడపిల్లలు బొనమెత్తటానికి తమ పుట్టింటికి వస్తారు. అమ్మవారిని తమ కూతురిగా భావించి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు చేసి సమర్పిస్తారు. ఈ తంతును గతంలో ఊరడి అనేవాళ్ళు తర్వాత కాలంలో బోనాలుగా మారింది. దుష్ట శక్తులను పారద్రోలేందుకు పూర్వం దున్నపోతును ఆలయంలో బలి ఇచ్చే వారు. ఇప్పుడు వాటికి బదులుగా కోడి పుంజులను, గొర్రెపోతు,మేకపోతు లను బలి ఇవ్వడం ఆనవాయితీగా వచ్చింది. బోనాల సందర్భంగా మహిళలు పట్టుచీరలు, నగలు ధరించి సాంప్రదాయబద్ధంగా ముస్తాబవుతారు. బోనాలు తీసుకెళ్తున్న మహిళలను అమ్మవారు పూనకం రూపంలో ఆవహిస్తుందని నమ్ముతారు. మొక్కు ఉన్న వారు ఇంట్లో బయలెల్లిన బోనం మొదలుకుని ముత్యాలమ్మ అమ్మవారి గుడి చెంతకు చేరే వరకు నేలపై పాదం పడకుండా చీర నేలపై పరుస్తూ చేరపై నడిపిస్తూ గుడి వరకు తీసుకెళ్తారు. వారిని శాంతపరిచేందుకు ఆలయం దగ్గర బోనం ఎత్తిన మహిళ కాళ్ళ మీద నీళ్ళు పోస్తారు. సికింద్రాబాద్ లో గురుద్వారా దగ్గర పీనుగుల మల్లన్న గుడి ఉంటుంది. ఈ ఆలయానికి సంబంధించి ఓ ఐతిహ్యం ప్రచారంలో ఉంది. జంట నగరాల్లో 1868కి పూర్వం ప్లేగు వ్యాధి ప్రబలింది. వేల మంది చనిపోయారు. శవాలను ఈ మల్లన్న ఆలయం దగ్గర పడేసేవారట. శవాల దిబ్బగా ఉండటం వల్ల ఈ గుడికి 'పీనుగుల మల్లన్న గుడి' అనే పేరు వచ్చిందని చెబుతారు.

### అసలు బోనం అంటే..?

బోనం అంటే భోజనం అని,అమ్మవారికి సమర్పించే నైవేద్యాన్ని బోనం అంటారు. స్త్రీలు ఈ పండుగను జరుపుకుంటారు. కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం, బియ్యం వేసి పరమాన్నం చేస్తారు. వేప ఆకులు, పసుపు, కుంకుమతో కుండను అలంకరిస్తారు. మహిళలు అందంగా ముస్తాబై తల మీద ఈ కుండను మోస్తూ ఆలయాలకు తీసుకుని వెళతారు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, డొక్కాలమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకాలమ్మ మొదలైన రూపాలలో కాళికా దేవిని పూజిస్తారు. మహిళలు తాము సిద్ధం చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగలో ఆధ్యాత్మిక కారణాలకు మించిన ఆరోగ్య రహస్యాలు ఉన్నాయి. కొత్త కుండలో సగానికి సున్నం, పైభాగానికి నూనె రాసి, పసుపు, కుంకుమలు పూసి, చందనం పూస్తారు. ఘటాన్ని అన్నంతో నింపి, దాని చుట్టూ మామిడి, వేప ఆకులతో దండలు వేస్తారు. ఘటంపై దీపం వెలిగించడానికి మట్టి ప్రమిద పెట్టి దీపం వెలిగించి చుట్టుపక్కల అందరితో కలిసి వెళ్లి బోనం సమర్పిస్తారు.

### బోనం వెనకున్న శాస్త్రం

ఆషాడం అంటే వర్షాకాలం ప్రారంభం అవుతుంది. దీంతో తీవ్రమైన జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే సమయం ఇది. వైద్య శాస్త్రం పరిణతి చెందని కాలంలో ప్లేగు, కలరా, మశూచి వంటి మహమ్మారుల బారిన పడి పిట్టల్లా జనాలు చనిపోయేవారు. ఈ విపత్తుల నుండి రక్షించాలని అమ్మవారిని పూజించేవారు. ప్రతి లోగిలి ముందు కల్లాపి చల్లడం, ముగ్గులు వేయడం, వేపాకులు, పసుపు రాసుకోవడం వల్ల క్రిములు తొలగిపోతాయి. బోనం పాత్రలో



బియ్యం, ఉల్లి, మిరియాలు, పరమాన్నం వేసి మూతపెట్టి నూనె పోసి దీపం వెలిగించాలి. వంశం సుభిక్షంగా ఉండాలని, కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో జీవించాలని సాక పోస్తారు. మశూచి వంటి వ్యాధుల నుంచి కాపాడుతుందంటారు. హైదరాబాద్లో జగదాంబిక ఆలయంలో తొలి బోనం సమర్పిస్తారు. తర్వాత రెండో బోనం బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లికి, మూడో



బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సమర్పిస్తారు. అమ్మవారి సోదరుడైన పోతురాజును ప్రతిబింబించే ఒక వ్యక్తి బోనాలకు ప్రాతినిధ్యం బోనాలు చెల్లిస్తాడు.తెలంగాణల జరుపుకునే ప్రతి ఒక్క పండుగకూ ఒక చారిత్రక నేపథ్యం అనేది కచ్చితంగా ఉంటుంది. అలాగే శాస్త్రీయత (సైంటిఫిక్ రీజన్) ఉంటుంది. తెలంగాణ సంస్కృతిని సైతం చాటి చెప్పే మాదిరిగానే పండుగలుంటాయి. డప్పులు, తాళాల మధ్య నెత్తి మీద బోనం పెట్టుకుని భక్తి శ్రద్ధలతో భక్తులందరూ అమ్మవారికి బోనం సమర్పిస్తారు ఆడోళ్లు. ఈ పండుగకు దేశవిదేశాల్లోనూ ఒక పేరుంది. ఈ పండుగను విదేశాల్లో సైతం ఘనంగా జరుపుకుంటారు.

# డీఎస్సీ పరీక్షలు మూడు నెలలు వాయిదా వేయాలి

**ఓయూలో విద్యార్థి, నిరుద్యోగులపై పోలీసుల భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహ రావు, ఏ.బి.ఎస్.ఎఫ్. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్.**

**కె.యు. లైబ్రరీ ముందు డీఎస్సీ అభ్యర్థుల నిరసన.**



వరంగల్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితిని అర్థం చేసుకుని, తక్షణమే డీఎస్సీ పరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలని పి.డి. ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఏ బి ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు పి.డి.ఎస్.యు, ఎ.బి.ఎస్.ఎఫ్. విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ తో గంటసేపు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు, మంద నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల మానసిక సన్నద్ధత, ప్రిపరేషన్, సిలబస్ లను కనీసం పరిగననణలోకి తీసుకోకుండా విద్యార్థి నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్దిరోజులుగా డీఎస్సీ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలని కోరుతుంటే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. టెట్, గ్రూప్-1, హెచ్.డబ్ల్యు.ఓ, డీఎస్సీ ఇలా వేరువేరు సిలబస్ లతో కూడిన పరీక్షలు వరుసగా నిర్వహిస్తుంటే విద్యార్థి నిరుద్యోగ అభ్యర్థులు సరైన సన్నద్ధత లేకుండానే పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు ,విలువైన జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు సరైన పరిష్కార మార్గా న్ని చూపకుండా పోలీసులతో భౌతిక దాడులకు పాల్పడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియు తంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థి, నిరుద్యోగులు మరియు మీడియా మిత్రులపై పోలీసులు భౌతిక దాడులకు పాల్పడటాన్ని విద్యార్థులు ,మేధావులు, అన్ని వర్గాల ప్రజలతో పాటు తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండించాలని కోరారు. భౌతిక దాడికి పాల్పడిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షల వాయిదా విషయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో కాకుండా, అభ్యర్థుల మానసిక స్థితిగతులను అర్థం చేసుకొని అభ్యర్థుల కోణంలో ఆలోచించి డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు అభిరామ్ రమేష్, డి.ఎస్సి అభ్యర్థులు శ్రీకాంత్ రెడ్డి, పృథ్వీ రాజ్, క్రాంతికిరన్,శంకర్, శారద, మల్లేష్, నాగరాజు, రవీందర్, లక్ష్మణ్, అనిల్, ఎ.బి.ఎస్.ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు దార సురేష్, కె.యు.అధ్యక్షులు దుడపాక నరేందర్, కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ




ఖానాపురం(గౌతమ్ న్యూస్): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ 1989 లో ఐక్యరాజ్యసమితి స్థాపించిన ఈ దినోత్సవం జనాభా సమస్యల గురించి , సుస్థిర అభివృద్ధి వాటి సమస్యల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది ప్రపంచ జనాభా దినోత్సవం యొక్కతీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుంది. కుటుంబ ప్రణాళిక, పునరుత్పత్తి, ఆరోగ్యం ,లింగ సమానత్వం, తల్లి బిడ్డల ఆరోగ్యం , యువత సాధికారత వంటి కీలక అంశాలపై దృష్టి పెడుతుంది. కొన్ని అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా స్థూల ప్రత్యుత్పత్తి రేటు 2050 నాటికి ఒకటి పాయింట్ 1.29 గా పడిపోతుంది. 1950లో 4.5 ఉన్న ప్రత్యుత్పత్తి రేటు 2024 వరకు 2.1 చేరుకుంది. జనాభా పెరుగుదల రేటు తగ్గింది తగ్గుతూ వస్తుంది. ప్రపంచ జనాభా దినోత్సవం ప్రపంచ జనాభా డైనమిక్స్ యొక్క సంక్లిష్టత మరియు స్థిరమైన అభివృద్ధి పునరుత్పత్తి ఆరోగ్యం హక్కులు ఇచ్చే విధానాల కోసం వాదించడం మరియు పరిష్కరించడం వృద్ధాప్య జనాభా సమస్యలను పరిష్కరించి సమానమైన వృద్ధి చెందడం అనేది జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య హెల్త్ స్టాఫ్ నర్సు కనక లక్ష్మి, వినోద, ప్రతిభ,భార్గవి,జ్యోతి,రమ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గురుకులంలో వైద్యశిభిరం




ఖానాపురం(గౌతమ్ న్యూస్): జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో సీజనల్ వ్యాధుల దృష్ట్యా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈవైద్యశిభిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈసందర్భంగా సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, జలుబు, దగ్గు కండ్లకలక, స్కిన్ డిసీజెస్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.పరిసరాల పరిశు భ్రత,వ్యక్తిగతశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ రుచిత , సూపర్వైజర్ రామలింగయ్య హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ప్రిన్సిపాల్ , స్కూల్ హెల్త్ సూపర్వైజర్ పాల్గొన్నారు

## 'నింగిలో నివాసం'.. బెంగళూరు కంపెనీ ప్రయత్నం



బెంగళూరుకు చెందిన స్టార్టప్ ఆకాశలబ్ధి వినూత్న ప్రయత్నం చేస్తోంది. వ్యోమగాములు, పరిశోధకులు, అంతరిక్ష పర్యాటకులకు ఆతిథ్యం ఇవ్వడానికి అంతరిక్షంలో నివాసాలను నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. ఆరు నుంచి 16 మందికి వసతి కల్పించేలా అంతరిక్ష నివాస పరిష్కారాన్ని రూపొందిస్తోంది ఆకాశలబ్ధి. దీనికి సంబంధించిన వివరాలను లింక్డ్ఇన్‌లో వెల్లడించింది. దీన్ని 'తారల మధ్య ఇల్లు'గా పేర్కొంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. 'అంతరిక్ష్ హబ్' పేరుతో ఆవాస నమూనాను ఆకాశలబ్ధి సిద్ధం చేసింది. 'అంతరిక్ష్ హబ్' అనేది విస్తరించదగిన షెల్ వంటి నిర్మాణం. ఇది అసాధారణమైన అంతరిక్ష శిథిలాలు, రేడియేషన్ నుంచి రక్షణ కల్పిస్తుంది. అంతరిక్షంలో నివాసంతో పాటు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించేలా దీని డిజైన్‌ను రూపొందిస్తున్నారు. 'అంతరిక్ష్ హబ్'ని మైక్రోగ్రావిటీ ప్రయోగాలు, ఉపగ్రహ నిర్వహణ, కక్ష్య రవాణా నిల్వ కోసం ఉపయోగించవచ్చు. తాము చేస్తున్న ప్రయత్నం మున్ముందు చంద్రుడిపైనా ఆవాస అన్వేషణకు తోడ్పడుతుందని కంపెనీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. నిర్మాణం అనుకున్న గమ్యాన్ని చేరుకున్న తర్వాత పూర్తిగా ఏర్పాటు చేయడానికి సుమారు ఏడు రోజులు పడుతుందని ఆకాశలబ్ధి సీఈవో సిద్దార్థ్ జెనా చెప్పారు. కాగా మిషన్ కోసం స్లాట్‌ను బుక్ చేయడానికి ఈ కంపెనీ ఇలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ఎక్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

## 2026 నాటికి భోగాపురం ఎయిర్పోర్టు పూర్తి



అమరావతి ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకమైన భోగాపురం ఎయిర్పోర్టు పూర్తయితే ఇక్కడి యువత వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు. '2026 జూన్ నాటికి విమానాశ్రయం తొలిదశ పూర్తి చేస్తాం. పారిశ్రామికంగా ఎదిగేందుకు ఈ ప్రాంతానికి మంచి అవకాశాలున్నాయి. భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం కూడా జరగాలి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నీ మొదటి నుంచి చేయాల్సి వస్తోంది' అని భోగాపురం పర్యటనలో వ్యాఖ్యానించారు. ఈ ఎయిర్ పోర్ట్ పూర్తయితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. దీనిని పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై ఉందన్నారు. హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్నారు. ఈ ప్రాంతానికి భోగాపురం గ్రోత్ ఇంజిన్గా పని చేస్తుందన్నారు. విమానాశ్రయం పూర్తయితే ఈ ప్రాంతం ఎకనమిక్ హబ్గా మారుతుందన్నారు. చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడికి ముందుకొచ్చిన
## అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం



అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం నాడు మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణలో పెట్టుబడులకు అంగీకరించిందని మంత్రి తెలిపారు. డేటా ట్రాన్స్‌మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇప్పుడా కంపెనీ పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని వెల్లడించారు. సమావేశంలో పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు, డైరెక్టర్ నమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా,సియాన్ ఫిలిప్స్, జో జోగ్బి, అశోక్ పెర్సోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.ఎ

## నీట్ వివాదంపై సుప్రీంకోర్టు విచారణ.. ఏం తేల్చిందంటే..!



దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న నీట్ వివాదంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. మే 5న మెడికల్ ప్రవేశ పరీక్ష కోసం జరిగిన అవకతవకలు పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు నీట్-యూజీ విచారణను వచ్చే గురువారం (జూలై 18కి) వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై జరుగుతున్న విచారణకు సంబంధించి నివేదికను సీబీఐ కోర్టుకు సమర్పించింది. శుక్రవారమే విచారణ చేపడతామని న్యాయస్థానం చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. జూలై 8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ అఫిడవిట్లు పిటిషన్‌దారులకు ఇంకా చేరలేదని.. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జూలై 18కి వాయిదా వేస్తున్నట్లు చంద్రచూడ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే లీకైన ప్రశ్నపత్రం బీహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విస్తృతంగా వ్యాప్తి చెందలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సుప్రీంకోర్టుకు తెలియజేసినట్లు సమాచారం. అంతేకాకుండా సోషల్ మీడియాలోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన నివేదికను ధర్మాసానానికి సీబీఐ సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది.

## సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురండి..ఎ

### బండి సంజయ్‌కు కేటీఆర్ లేఖ



ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురావాలని.. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. అనేక సార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పది సార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈసారి అయినా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి అంటూ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని బండి సంజయ్‌కు సూచించారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంత మేరకు తీరుతాయన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులు, వనరులు ఈ ప్రాంతంలో పుష్కలంగా ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలకుల వైఫల్యం వల్ల చేనేత రంగం సంక్షోభంలో ఉందని విమర్శించారు. నేతన్నలను ఆదుకోవడంలో రాష్ట్ర సర్కారు ఫెయిల్ అయిందన్నారు. ఈ సారి కేంద్ర బడ్జెట్ లో సిరిసిల్లకు గుడ్ న్యూస్ వచ్చేలా చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సూచించారు.

# నైపుణ్యమున్న జనాభా దేశానికి ప్రయోజనమే!



భారతీయ శ్రామిక శక్తిలో నైపుణ్యం లేకపోవడం పెద్ద సవాలు. భవిష్యత్తులో సృష్టించబడే కొత్త ఉద్యోగాలలో చాలావరకు అత్యంత నైపుణ్యం కలిగి ఉంటాయి. తక్కువ మానవ మూలధనం, నైపుణ్యాల కొరత కారణంగా భారతదేశం ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవచ్చు. అందువల్ల, భారతీయ శ్రామిక శక్తిని సమర్థవంతంగా నైపుణ్యం కలిగినదిగా చేయడానికి ఆరోగ్యం విద్య అవకాశాలు గణనీయంగా మెరుగుపరచాలి. భారతదేశంలో జనాభా పరివర్తన ప్రయోజనాలను పొందడంలో భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ స్వభావం మరొక అడ్డంకి. పారిశ్రామికీకరణ, గ్లోబలైజేషన్, నాల్గవ పారిశ్రామిక విప్లవం సాంకేతిక పురోగతి కారణంగా భవిష్యత్ వృద్ధి నిరుద్యోగంగా మారుతుందనే ఆందోళన పెరుగుతోంది. స్థిరమైన అభివృద్ధి కోసం జనాభా సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెట్టడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారు.

### నైపుణ్యాలను పెంపొందించాలి

దేశ ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల ప్రాముఖ్యత ఎక్కువ. మానవ అభివృద్ధి అనేది సమాజంలోని ప్రజలందరి జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచే ప్రక్రియ. అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరుల ఆధారిత దేశాలు జపాన్, దక్షిణ కొరియా, చైనా, జర్మనీ యునైటెడ్ స్టేట్స్. అవి నైపుణ్యం కలిగిన మానవ వనరుల కారణంగానే అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయి. కాబట్టి ఏ దేశంలో అయినా మానవ మూలధనాన్ని మెరుగుపరచడం అవసరం. భారతదేశ జనాభాలో 62.5% మంది 15-59 సంవత్సరాల వయసులో ఉన్నారు. ఇది నిరంతరం పెరుగుతోంది. 2036 నాటికి ఇది సుమారుగా 65% కి చేరుకుంటుంది. ఎకనామిక్ సర్వే 2018-19 ప్రకారం, భారతదేశ జనాభా డివిడెండ్ 2041 నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఆ సమయంలో పని చేసే వయస్సు వాటా, అనగా 20-59 సంవత్సరాల, జనాభా 59%కి చేరుతుందని అంచనా. ప్రపంచంలో అత్యంత తక్కువ వృద్ధాప్య జనాభా కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి. 2020 నాటికి, భారతదేశంలో మధ్యస్థ వయస్సు కేవలం 28 సంవత్సరాలు మాత్రమే. అదే చైనా, యుఎస్‌లలో 37, పశ్చిమ ఐరోపాలో 45, జపాన్‌లో 49 సంవత్సరాలుగా ఉంది. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ సంస్థ, భారతదేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్‌పై చేసిన అధ్యయనం ప్రకారం, దేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్ అవకాశాలు 2005-06 నుండి 2055-56 వరకు ఐదు దశాబ్దాల పాటు అందుబాటులో ఉంటాయి. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల కంటే ఎక్కువ. పని చేసే వయస్సు జనాభాలో 65% కంటే ఎక్కువ మందితో భారతదేశం ఆర్థిక సూపర్ పవర్‌గా ఎదుగుతుంది. రాబోయే దశాబ్దాలలో ఆసియా సంభావ్య శ్రామికశక్తిలో భారతదేశం సగానికి పైగా సరఫరా చేస్తుంది. అందువల్ల ప్రజలకు నైపుణ్యాలను పెంపొందించడానికి భారతదేశం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

### ప్రపంచ విధానాలను నేర్చుకోవాలి!

యూఎన్‌డీపీ వారి మానవ అభివృద్ధి సూచికలో భారతదేశం 193 దేశాలలో 134 స్థానంలో ఉంది. ఇది ఆందోళనకరమైనది. జనాభా కోసం లాభదాయకమైన ఉపాధి అవకాశాలను సృష్టించగలిగితేనే జనాభా డివిడెండ్ పూర్తిగా గ్రహించబడుతుంది. అందువల్ల, భారతీయ శ్రామిక శక్తిని సమర్థవంతంగా నైపుణ్యం కలిగినదిగా చేయడానికి ఆరోగ్యం విద్య అవకాశాలు గణనీయంగా మెరుగుపరచాలి. భారతదేశంలో యువతకు ఉపాధి కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెంచాలి. దీని కోసం కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి దేశంలో 50 కోట్ల మందికి నైపుణ్యాలను పెంచడం అనే లక్ష్యంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ని స్థాపించింది. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యలో సరైన పెట్టుబడులు పెట్టడం ద్వారా విద్యా స్థాయిలను మెరుగుపరచాలి. మెరుగైన విద్యా వ్యవస్థతో మాత్రమే భారత్ జనాభా డివిడెండ్‌ను పొందగలదు. పెరిగిన శ్రామిక శక్తి తగినంత నైపుణ్యం, విద్యావంతులకు లాభదాయకమైన ఉపాధిని అందించకపోతే, మనం జనాభా విపత్తును ఎదుర్కొంటాము. జపాన్, కొరియా వంటి దేశాల నుండి ప్రపంచ విధానాల నుండి నేర్చుకోవడం, దేశీయ సంక్లిష్టతలను పరిగణనలోకి తీసుకుని పరిష్కారాలను రూపొందించడం ద్వారానే, మనం జనాభా డివిడెండ్ ప్రయోజనాలను పొందగలుగుతాము.

# సస్పెన్షన్లు సరే.. శిక్షలు పడతాయా!



రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఏసీబీ దాడులు పెరిగిపోయాయి. ఆరు నెలల్లోనే 70 మందికి పైగా లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మరికొందరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నారు. సాక్ష్యాధారాల కోసం వీడియోలు రికార్డు చేస్తున్నారు. అరెస్టులతో సరిపెట్టకుండా వారి ఆస్తులు, బినామీల వివరాలు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులు, బంగారం, భూములు, స్థిర చరాస్తులను లెక్కగడుతున్నారు. ఏసీబీ కేసు నమోదు కాగానే సంబంధిత శాఖలు వారిని సస్పెండ్ చేస్తున్నాయి. అయితే ఏసీబీ కేసుల చరిత్రను పరిశీలిస్తే... అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన వారిలో కొందరికి మాత్రమే శిక్షలు పడుతుండగా.. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండా మళ్లీ ఉద్యోగంలో చేరుతున్నట్లు తెలుస్తున్నది. మరికొందరిపై విచారణకు అసలు ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వడం లేదు. దీంతో లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ వారిపై కచ్చితంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం, ఏసీబీ వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

### రెండు రకాల కేసులు..

సాధారణంగా ఏసీబీ అధికారులు రెండు రకాల కేసులు నమోదు చేస్తారు. ఇందులో మొదటిది.. లంచం అడుగుతున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. సంబంధిత ఉద్యోగులను లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం. దీన్ని ట్రాప్ కేసు అని పిలుస్తారు. రెండోది ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. అవినీతి చేసి ఆస్తులు సంపాదించినట్టు కంప్లైంట్ వస్తే మొదట వివరాలు సేకరించి.. ఆ తర్వాత వారి ఇండ్లు, బంధువులు, బినామీల ఇండ్లపై ఒకేసారి దాడులు చేశారు. డబ్బు, పత్రాలు, బంగారం అన్నీ స్వాధీనం చేసుకుంటారు. ఆ తర్వాత వారి జీతం, ఇతర అధికారిక ఆదాయాలూ అన్నీ లెక్కవేసి, అంతకంటే ఎక్కువ ఉంటే అది ఎలా వచ్చిందో విచారణ జరుపుతారు. సరైన కారణాలు చెప్పకుంటే ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసు పెడతారు.

### శిక్షలు పడుతున్నది కొందరికేనా!

లంచం తీసుకుంటూ లేదా ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఏసీబీకి పట్టుబడుతున్న వారిలో చాలా మందికి శిక్షలు పడడం లేదనే చర్చ జరుగుతున్నది. సగం మందిపైనే నేర నిరూపణ జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. అప్పటికప్పుడు శాఖాపరంగా సస్పెన్షన్ కు గురైనా.. ఆ తర్వాత ఏడాదికో, రెండేళ్లకో ఎలాగోలా విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి వంద మందిలో 52 మందిపై కేసులు రుజువు అవుతుండగా.. తెలంగాణలో వందలో 63 మంది కేసులు రుజువు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ట్రాప్ కేసుల్లో 65 శాతం శిక్షలు పడుతుంటే.. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో 12 శాతం కూడా శిక్షలు పడనట్లు తెలుస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రెండు వేలకు పైగా ఏసీబీ కేసులు పెండింగ్ లో ఇంకా పెండింగులోనే ఉండడం గమనార్హం. ఏసీబీ కేసుల్లో చిన్నస్థాయి ఉద్యోగులకే శిక్షలు పడుతున్నాయని, వారిపైనే చర్యలు తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. ప్రభుత్వ అధికారులపై ప్రాసిక్యూషన్ జరపాలంటే సర్కారు అనుమతి కావాలన్న నిబంధన కొందరికి వరంగా మారుతున్నదని, ఏసీబీకి పట్టుబడిన వారు తమ పలుకుబడిని ఉపయోగించి, రాజకీయ నేతల ద్వారా ఒత్తిళ్లు చేయించి ఉన్నతాధికారులు ప్రాసిక్యూషన్కు అనుమతివ్వకుండా చూసుకుంటున్నారనే చర్చ సైతం ఉన్నది. దీనివల్ల కేసులు ఏండ్ల తరబడి పెండింగ్లో పడిపోతున్నాయి. కొన్ని కేసులైతే కోర్టు విచారణకు వెళ్లకుండానే మూసివేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో ఒక్క రెవెన్యూ శాఖలోనే 50కి పైగా ఏసీబీ కేసులను మూసివేశారనే చర్చ ఉన్నది.

### విచారణ ఆలస్యమవుతుండడంతో..

నిబంధనల ప్రకారం ఏసీబీ నివేదికపై ట్రాప్ కేసులో పట్టుబడ్డ వారిపై మూడు నెలల్లో, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆరు నెలల్లో ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో నెలల తరబడి విచారణ సాగుతుండడంతో చాలా మంది తప్పించుకుంటున్నారనే చర్చ ఉన్నది. ఏడాదికి పైగా విచారణ కొనసాగితే కేసు వీగిపోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సాక్ష్యాలు తారుమారు కావడం, సాక్ష్యులు ఎటో వెళ్లిపోవడం, బాధితులు, నిందితుల మధ్య ఒప్పందాలు కుదరడం, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణను ప్రభావితం చేయగలగడం.. ఇలా అనేక కారణాలతో కేసులు నీరుగారిపోతాయని పేర్కొంటున్నారు.

### ఇలా చేస్తేనే ప్రయోజనం..

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హెల్ప్ లైన్ నంబర్ 1064 సేవలు ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. లంచం కోసం అధికారులు వేధిస్తే.. ఈ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఏటేటా తమ ఆస్తిపాస్తులను రిటర్న్స్ రూపంలో చూపించాల్సి ఉండగా.. అది జరగడం లేదు. దీన్ని కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాలనే డిమాండ్ సైతం ఉన్నది.


# నెరవేరిన ఉపాధ్యాయుల ప్రమోషన్ల కల

దశాబ్దాల కాలం పాటు ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల కల నెరవేరడంతో టీచర్లు ఆనందోత్సహాల్లో మునిగితేలుతున్నారు. గత పదేళ్లుగా పదోన్నతులు లేక ఐదేళ్లుగా బదిలీలు లేక నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్న టీచర్ల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్రియను పూర్తి చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పదోన్నతులు, బదిలీలు పొంది నూతన పాఠశాలల్లో చేరిన టీచర్లు బోధనపై దృష్టి సారించనున్నారు. గౌరవ ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉండడంతో, వారు దృఢ సంకల్పంతో వెనుకంజ వేయక టీచర్ల పదోన్నతులు, బదిలీలు జరిపేలా సాహసోపేత నిర్ణయం తీసుకోవడం దానికి విద్యా శాఖ ఉన్నతాధికారులు కూడా పట్టుదలగా వ్యవహరించి ప్రక్రియను కొనసాగించడం వల్ల అనేక వేల మంది టీచర్లు పదోన్నతులు పొందగలిగారు, బదిలీలకు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని టీచర్లందరూ పదోన్నతులు, బదిలీల కోసం సుదీర్ఘకాలం ఎదురుచూసిన మాట వాస్తవం. దీనికి కారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమకు పదోన్నతులు, ఇతరత్రా అంశాలలో అన్యాయం జరిగిందని భావించారు. ప్రత్యేక తెలంగాణ సహకారం అయితే తమ ఆశలు నెరవేరుతాయని కలగన్నారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమైనారు. ఆశించిన విధంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయింది. కానీ టీచర్ల పదోన్నతుల విషయంలో మాత్రం వారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించలేదు, ఇతరత్రా ప్రయోజనాలు నెరవేరలేదు. ఒకవేళ ఈ దశాబ్ద కాలంలో ఏవైనా పదోన్నతులు లభించాయంటే అవి అరకొరగానే జరిగాయి.

### కోర్టులూ, కేసులూ, నిరాశా...!

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రస్తావన తెచ్చినప్పుడల్లా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య తెరపైకి వచ్చేది. ఆ విషయం కోర్టు పరిధిలో ఉండటం వల్ల అప్పటి ప్రభుత్వం కూడా ఆ విషయమై శ్రద్ధ చూపకపోవడం వల్ల అటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇటు పంచాయతీరాజ్ టీచర్లు న్యాయంగా వారికి రావలసిన పదోన్నతులను పొందలేక నష్టపోతూ వచ్చారు. 2017లో అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల వేదిక సాక్షిగా వేలాదిమంది భాషోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తామని ప్రకటించింది. అది కూడా జరగలేదు. వీటన్నిటికీ కారణం కోర్టు కేసులే. ప్రభుత్వం చొరవ తీసుకొని టీచర్లకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని భావించి గత సంవత్సరం ప్రక్రియను ప్రారంభించగా, కొంతమంది టీచర్లు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు, మార్గదర్శకాలను ఆధారంగా చేసుకుని తమకు న్యాయం జరగడం లేదని కోర్టును ఆశ్రయించారు. కోర్టు కేసుల వ్యవహారంతో విసుగు చెందిన ప్రభుత్వం వాటి పరిష్కారానికి ప్రయత్నించకుండా వదిలివేయడంతో ఆ ప్రక్రియ సజావుగా ముందుకు సాగలేదు. టీచర్ల కోర్టు కేసులు పండిట్ వర్సెస్ ఎస్జీటీ, టెట్ వర్సెస్ నాన్ టెట్, డి.ఎడ్ వర్సెస్ బి.ఎడ్‌గా సాగాయి. వీటితో పాటు 317 జీవో బాధితులు, స్పౌజ్ బాధితులు మొదలుగా కేసులు కొనసాగాయి. ఇన్ని సమస్యల నడుమ టీచర్ల పదోన్నతులు, బదిలీలు జరిగేలా లేవని భావించిన అధిక శాతం మంది టీచర్లు నిరాశ చెందారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ఎటువంటి చొరవ తీసుకోలేదు.





### సీఎం ఆదేశాలతో వడివడిగా...

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు పాఠశాల విద్యను బలోపేతం చేయడంపై వారు దృష్టి సారించారు. అందులో భాగంగా గతంలో వివిధ కారణాలతో కోర్టు కేసుల వివాదాలతో నిలిచిపోయిన టీచర్ల పదోన్నతులు, పండిట్, పీఈటీ పోస్టుల ఉన్నతీకరణ, బదిలీలపై ప్రత్యేక చొరవ చూపారు. ఎన్ని అవరోధాలు, ఆటంకాలు ఎదురైనా టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ సజావుగా ముందుకు సాగేలా చూడాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అవసరమైతే కోర్టుకు హాజరై విద్యాశాఖ పక్షాన సరైన సమాధానం చెప్పి ప్రక్రియ కొనసాగేలా ముందడుగు వేయాలని సూచించారు. రెండు దశాబ్దాలుగా ఉన్నతీకరణ కోసం చకోర పక్షుల్లా ఎదురు చూసిన భాషా పండితులు కల ఎట్టకేలకు నెరవేరింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల పోస్టులను అప్ గ్రేడ్ చేయడంతో పండితులంతా స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు.

### బదిలీలకు క్యాలెండర్

నిరుద్యోగులకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు బదిలీలకు సంబంధించి క్యాలెండరును విడుదల చేయాలని, గతంలో కొనసాగిన నెలవారీ పదోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దొడ్డిదారి బదిలీలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా బదిలీలు పదోన్నతులు నిర్వహించడంపై ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు. ఇదే ప్రక్రియను భవిష్యత్తులో కొనసాగించాలని కోరుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆశిద్దాం...